KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...

## నేటి మాట

ప్రతి మనిషికీ వ్యక్తిత్వం ఉన్నట్లే, ప్రతి దేశానికీ, జాతికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది. దాన్ని పరిరక్షించుకోవాలి. అలా చేయనినాడు ఆ జాతి నశించిపోతుంది



-స్వామి వివేకానంద

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 105 | గురువారం 02 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## ఐదేళ్ల పసిపాప హత్య.. చెరువు కట్టపై మృతదేహం

- గ్రామంలో కలకలం రేపిన ఘటన
- ఇంటి బయట నిద్రలోనే దాడి
- ఆభరణాల కోసమా హత్య..?
- పోలీసుల దర్యాప్తు ప్రారంభం
- విషాదంలో మునిగిన గ్రామం



2 లో

## జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..

- మార్చిలో రూ.2 లక్షల కోట్లు ఇన్‌కమ్
- స్థూల వసూళ్లు రూ.2,00,064 కోట్లు
- గతేడాదితో పోలిస్తే 8.8% వృద్ధి
- దిగుమతుల పన్నుల్లో భారీ పెరుగుదల
- నికర వసూళ్లు రూ.1.77 లక్షల కోట్లు



2 లో

## ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు తీపికబురు..

- 21 వస్తువులతో 'స్పెషల్ కిట్'!
- 2026-27 నుంచి కొత్త నిబంధనలు
- ఒకే యూనిఫామ్ విధానం అమలు
- సమానత్వానికి ప్రాధాన్యం
- కార్పొరేట్ స్థాయి సదుపాయాలు
- లక్షలాది విద్యార్థులకు లాభం



2 లో

## బనకచర్లకు అంగీకరిస్తే తెలగాణకు అన్యాయమే: కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ

- లోక్‌సభలో కేంద్రంపై విమర్శలు
- విభజన హామీలు అమలు కాలేదని ఆరోపణ
- చంద్రబాబుకు మద్దతు కోసమేనా నిర్ణయం..?
- మౌలిక సదుపాయాల్లో వివక్ష ఆరోపణలు
- తెలంగాణ ప్రయోజనాలపై ప్రశ్నలు



2 లో

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం



2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలిపింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై సుదీర్ఘంగా చర్చించిన పార్లమెంట్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లును గురువారం రాజ్యసభ ముందుకు తీసుకెళ్లనున్నారు. ఇక ఈ బిల్లుకు ఎన్డీఏ, కాంగ్రెస్ ఎంపీలు మద్దతు తెలిపారు. కానీ రాష్ట్ర పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ మాత్రం వ్యతిరేకించింది. లోక్ సభ నుంచి కూడా వాకౌట్ చేసి రాజధానిపై మరోసారి తనవైఖరేంటో స్పష్టం చేసింది. దీంతో అమరావతికి చట్టబద్ధత తెలపడంపై రాష్ట్ర కూటమి ఎంపీలు ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని భావోద్వేగానికి గురయ్యారు.

**వారి కన్నీళ్లే ఈ చట్టానికి పునాది: అమరావతి బిల్లుపై పెమ్మసాని భావోద్వేగం**

అమరావతి చట్ట బద్ధత బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చలో కేంద్ర మంత్రి, టీడీపీ ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రసంగిచారు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉంటుందా అన్న అనుమానాలకు ఈ సవరణ ముగింపు పలుకుతుందని ఆయన స్పష్టం చేశారు. అమరావతి అనేది చంద్రబాబు ఆశయం, కల, ధ్యేయమని చెప్పారు. వికేంద్రీకరణ పేరుతో జగన్ ప్రభుత్వం మూడు ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టిందన్నారు. అయితే జగన్ అణచివేత చర్యల వల్లే అమరావతి ఒక గొప్ప ఉద్యమంగా మారి దేశం దృష్టిని ఆకర్షించిందని పెమ్మసాని పేర్కొన్నారు.

## తెలంగాణ పోరాటంలో 369మందిని కాంగ్రెస్ కాల్చి చంపింది


### : కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు



2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విభజన అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు.

## తెలంగాణలో భారీగా పెరిగిన 'మీసేవ 'ఛార్జీలు



Government of Telangana
OFFICE OF THE COMMISSIONER ESD (MeeSeva) :: ITE & C Department

MeeSeva Centre ID: ______ District: ______ Owner Name: ______ Contact No: ______

Revised User Charges for MeeSeva Services Effective from 01.04.2026
( as per GO.Ms.No: ______ Dated: ______ ).

CATEGORY - B SERVICES :: ₹ 80/-
Some of the Top Category - B services

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.Income Certificate | 80 | 7 Working Days |
| | 2.Community Certificate | 80 | 30 Working Days |
| | 3.Residence Certificate | 80 | 7 Working Days |
| | 4.Application for New Food Security Card | 80 | Not Fixed by Dept |
| | 5.Corrections in Food Security Card | 80 | Not Fixed by Dept |
| | 6.OBC Certificate | 80 | 30 Working Days |
| | 7.Late Registration of Birth/Death | 80 | 60 Working Days |
| | 8.Electricity New Connection | 80 | Not Fixed by Dept |
| | 9.Family Membership Certificate | 80 | 30 Working Days |
| 10 | EWS Certificate | 80 | 7 Working Days |
| 11 | 1.Creamy / Non-Creamy Layer Application | 80 | 30 Working Days |
| 12 | 2.Econonically Weaker Sections (EWS) | 80 | 7 Working Days |
| 13 | 3.Creamy - Non Creamy Layer Application | 80 | 7 Working Days |
| 14 | Bhu Bharati eKYC Service | 80 | Instant |
| 15 | EBC Certificate | 80 | 7 Working Days |

CATEGORY - A SERVICES :: ₹ 62/-
Some of the Top Category - A services

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.Re-Issuance of Certificates | 62 | Instant |
| | 2.Encumbrance Certificate (EC) | 62 | 1 Working Day |
| | 3.Birth Certificate print | 62 | Instant |

TOP BILL PAYMENT SERVICES

| S.N | Service Name | User Charges (₹) | SLA Time |
|---|---|---|---|
| | 1.ePass Biometric Authentication | 35 | Instant |
| | 2.Farmer Registration Telangana | 18 | Instant |
| | 3.Court Case Intimation eKYC | 62 | Instant |
| | 4.Quarterly Tax Payment | 62 | Instant |
| | 5.RTA DL FEE PAYMENT | 62 | Instant |
| | 6.LLR SLOT BOOKING | 62 | Instant |
| | TGSPDCL/TGNPDCL Bill Payments: Upto 200 | 4 | |
| | 201 - 1000 | 9 | |
| | 1001 - 2500 | 18 | |
| | above - 2500 | 44 | |

Note: Rs.2.50 per page of scanning / printing after first 4 pages

2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27) మొదటి రోజే తెలంగాణ ప్రజలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, బిల్లు చెల్లింపుల కోసం వసూలు చేసే యూజర్ ఛార్జీలను భారీగా పెంచుతూ ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది.

## ఐటీ రిటర్న్ దాఖలు చేస్తే రేషన్ కార్డు కట్!

### ప్రభుత్వంపై కవిత సీరియస్



2 లో


న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐటీఆర్ ఫైల్ చేసిన వారి రేషన్ కార్డులను ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తోందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు రేషన్ కార్డుల అంశం మారిందని, గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదంటూ ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం 5 లక్షల రేషన్ కార్డులు ఇస్తే 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డులను తీసేసే ప్రయత్నం చేస్తోందని, ఐటీ రిటర్న్స్ దాఖలు చేశారని, చిన్న ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారనే కారణంతో రేషన్ కార్డులు ఏరివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చిరుద్యోగులకు మేలు జరిగే రేషన్ కార్డుల ఏరివేసే పైశాచిక ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె పలు అంశాలపై స్పందించారు.

**ఉద్యోగాలు దక్కకుండా అడ్డంకులు:** యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోలతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని కవిత ఆరోపించారు. డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగాలను తమవారికే ఇచ్చేలా జీవో నంబర్ 4 తీసుకొచ్చిందన్నారు. హీహెచ్‌డీకి 25 మార్కులు వెయిటేజ్ ఇవ్వటం కూడా కుట్రలో భాగమేనన్నారు.

# పదవిపై మంత్రుల్లో టెన్షన్

# తప్పిస్తారా? కత్తిరిస్తారా?

- పదవులపై అనిశ్చితి
- ముగ్గురు అవుట్?
- ఐదుగురు ఇన్ ప్లాన్
- సామాజిక సమీకరణ ఫాక్టర్
- కొత్త ఆశావహుల రేసు
- శాఖల మార్పు కసరత్తు
- హోం మంత్రిపై ఉత్కంఠ
- నిర్ణయం ఎప్పుడూ?



మిగతాది 2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** రాష్ట్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, శాఖల మార్పు ఉంటుందని జోరుగా ప్రచారం జరుగుతుండటంతో మెజార్టీ మంత్రుల్లో టెన్షన్ మొదలైంది. తమ పదవికి ముప్పు ఉంటుందేమోనని కొందరు ఆందోళన చెందుతున్నారు. తమ దగ్గర ఉన్న శాఖల్లో కోత పెడుతారేమోనని మరికొందరు మంత్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాఖలు తొలగించి, మరింత ప్రయారిటీ ఉన్న శాఖలు తమకు అప్పగిస్తారని ఇంకొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కేబినెట్ రీ-షఫిలింగ్ సామాజిక, జిల్లా రాజకీయ సమీకరణల ఆధారంగా.. శాఖల మార్పు పనితీరు ఆధారంగా జరిగే అవకాశం ఉన్నది. దీంతో కొందరు మంత్రులు తమ పదవికి ముప్పు ఏ మేరకు ఉంటుందోనని వారి సన్నిహితుల వద్ద చర్చిస్తున్నారు.

**ముగ్గురు అవుట్ ఐదుగురు ఇన్?**

కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, విస్తరణలో భాగంగా ప్రస్తుతం కొనసాగుతున్న వారిలో ముగ్గురు మంత్రులను పక్కన పెట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ మూడింటితో పాటుగా ఇప్పటికే ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను సైతం భర్తీ చేయాలని, ఇందుకోసం కేబినెట్‌లోకి కొత్తగా ఐదుగురిని తీసుకోవాలని అధిష్టానం భావిస్తున్నట్టు సమాచారం. మంత్రి పదవులు కోల్పోయే వారిలో అధిష్టానంతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారే ఉండటం ఆశ్చర్యంగా ఉన్నది. వారిని తొలగించడానికి ప్రధాన కారణం ఏంటి? అవినీతి ఆరోపణలా? నిత్యం వివాదాల్లో చిక్కుకోవడమా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనేది ఆసక్తికరంగా మారింది. పదవులు కోల్పోయే వారి జాబితాలో ఓసీ, బీసీ వర్గాలకు చెందిన మంత్రులు ఉన్నట్టు ఏఐసీసీతో సన్నిహిత సంబంధాలు ఉన్న ఓ నాయకుడు అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో విమర్శలు, అసమ్మతికి అవకాశం లేకుండా తొలగించిన మంత్రుల స్థానాలను వారి సామాజిక వర్గాలకు చెందిన వారితోనే (ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలు) భర్తీ చేయాలని అధిష్టానం నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. అలాగే, సామాజిక, జిల్లా సమీకరణాల ఆధారంగా ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేయనున్నారు.

## తెలంగాణ పంచాయతీలకు జాతీయ అవార్డుల పంట.. మంత్రి సీతక్క హర్షం



2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం జాతీయ స్థాయిలో మరోసారి తన సత్తా చాటింది. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన ప్రతిష్టాత్మక "దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు" లో రాష్ట్రానికి చెందిన రెండు గ్రామ పంచాయతీలు జాతీయ అవార్డులను దక్కించుకున్నాయి.

## దేశవ్యాప్తంగా భారీగా పెరిగిన ప్రీమియం పెట్రోల్, ఎల్పీజీ ధరలు



2 లో

**న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):** పశ్చిమాసియాలో మొదలైన యుద్ధం భారత్‌లో ఇంధన ధరలకు రెక్కలు తొడుగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా దేశ ప్రజలు చమురు, గ్యాస్ ప్రభావాన్ని ఎదుర్కొంటుండగా తాజాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ ప్రీమియం పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచింది.

# దేశవ్యాప్తంగా భారీగా పెరిగిన ప్రీమియం పెట్రోల్, ఎల్పీజీ ధరలు

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పశ్చిమాసియాలో మొదలైన యుద్ధం భారత్‌లో ఇంధన ధరలకు రెక్కలు తొడుగుతున్నాయి. ఈ యుద్ధం కారణంగా దేశ ప్రజలు చమురు, గ్యాస్ ప్రభావాన్ని ఎదుర్కొంటుండగా తాజాగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ ప్రీమియం పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచింది. వీటికి తోడు కమర్షియల్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు ఆకాశానంటాయి. ఢిల్లీలో ఎక్స్‌పి100 పెట్రోల్ ధర రూ.149 నుంచి ఏకంగా రూ.160 కి ఎగబాకింది. ఇక ఎక్స్‌ట్రా గ్రీన్ ప్రీమియం డీజిల్ ధర లీటరుకు సుమారు రూ.1.50 మేర పెరిగి రూ.రూ. 92.99 కి చేరుకుంది. అంతకు ముందు దీని ధర రూ. 91.49గా ఉండేది. ప్రీమియం పెట్రోల్ మెరుగైన ఇంజిన్ పనితీరు కోసం దీనిని హై-ఎండ్ కార్లు, సూపర్ బైక్‌లలో వాడుతారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, సరఫరాలో అంతరాయాల కారణంగా ఈ ధరల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది.

పెరిగిన కమర్షియల్ సిలిండర్ ధరలు:

తాజా పరిస్థితుల నేపథ్యంలో 19 కేజీల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధర భారీగా పెరిగింది. మార్చి 1న రూ. 1,768.50 ఉన్న సిలిండర్ ధర ఏప్రిల్ 1 నాటికి ఏకంగా రూ. 2,078.50కి చేరింది. అంటే గత నెల రోజుల్లోనే రూ.310 పెరిగింది. హైదరాబాద్? 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.194.50 కి పెరిగి రూ. 2,321 కి చేరుకుంది.

# పదవిపై మంత్రుల్లో టెన్షన్.. తప్పిస్తారా? కత్తిరిస్తారా?

మొదటి పేజీ తరువాయి

లంబాడ, మున్నూరుకాపులకు ప్రయారిటీ: ప్రస్తుత కేబినెట్‌లో లంబాడ, మున్నూరుకాపు సామాజిక వర్గాలకు ప్రయారిటీ లేదు. దీనితో కేబినెట్ విస్తరణలో ఆ రెండు సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నది. ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ప్రస్తుత మంత్రివర్గంలో ప్రయారిటీ లేదు. దీంతో ఆ రెండు జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలంటే ఏ సామాజిక వర్గానికి చెందిన మంత్రులను తొలగించాలి? అని విషయంపై అధిష్టానం ఆరా తీస్తున్నది. ఒకవేళ నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి ఇస్తే, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్ పోస్టు దక్కే చాన్స్ ఉన్నది. జిల్లాల సమీకరణాల కారణంగా లంబాడ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేదా చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్ పదవిలో ఏదో ఒకటి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తున్నట్లు తెలిసింది.

ఆశావహులు వీరే..

మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణ, విస్తరణలో మంత్రి పదవి కోసం పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోటీ పడుతున్నారు. రెడ్డి సామాజిక వర్గం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రెడ్డి ఉండగా, వెలమ సామాజిక వర్గం నుంచి ప్రేమ్ సాగర్ రావు, మధన్ మోహన్ రావు, మైనంపల్లి రోహిత్ ఉన్నారు. బీసీ సామాజిక వర్గం నుంచి ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, మహేశ్ కుమార్ గౌడ్, విజయశాంతి ఉండగా, ఎస్టీ సామాజిక వర్గం నుంచి బాలు నాయక్, రామచంద్రనాయక్ ఉన్నారు.

శాఖల మార్పుపై కసరత్తు

మెజార్టీ మంత్రుల శాఖలను మార్చేందుకు సీఎం రేవంత్ కసరత్తు ప్రారంభించినట్టు టాక్. మంత్రుల పనితీరు, వివాదాలు, అవినీతి ఆరోపణల ఆధారంగా శాఖలను మార్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. అందులో భాగంగా కొందరు మంత్రులకు ప్రస్తుతం ఉన్న శాఖను మార్చి, ఆస్థానంలో అంతగా ప్రయారిటీ లేని శాఖ అప్పగిస్తారని తెలుస్తున్నది. ప్రస్తుతం ఒక్కో మంత్రి వద్ద రెండు ప్రధాన శాఖలు ఉన్నాయి. అందులో ఒక శాఖను తొలగించి, కొత్తగా వచ్చిన మంత్రులకు అప్పగించే యోచనలో సీఎం ఉన్నట్టు తెలిసింది. కొందరు మంత్రులు అధిష్టానం వద్ద పైరవీలు చేసి కీలకశాఖలు పొందినా.. ఆ శాఖలో ఆశించిన స్థాయిలో పనితీరు చూపించలేదు. అలాంటి మంత్రుల వద్ద నుంచి సదరు శాఖలను తొలగించి, ఇతరులకు ఇచ్చే చాన్స్ ఉంది. మంత్రి పదవులు కోల్పోయిన వారికి ఏఐసీసీ, సీడబ్ల్యూసీ పదవులు ఇచ్చే అవకాశం ఉన్నది.

హోం మంత్రి ఎవరికి?

ప్రస్తుతం హోం మంత్రి పదవి సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉన్నది. శాఖల మార్పుల్లో భాగంగా ఆ పదవిని ఎవరికి ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు హోంమంత్రి పదవి ఇచ్చారు. ఇప్పుడు సైతం అదే సంప్రదాయాన్ని కొనసాగించేందుకు మహిళలకు ఇస్తారా? లేదంటే పురుషులకు ఇస్తారా? అనే చర్చ జరుగుతున్నది. శాఖల మార్పుల్లో భాగంగా దక్షిణ తెలంగాణకు చెందిన ఓ మంత్రికి ఆ పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.

కేరళం టూర్ తర్వాత నిర్ణయం

కేరళం ఎన్నికల ప్రచారానికి బయలుదేరిని సీఎం.. రెండు, మూడు రోజుల పాటు అక్కడే ఉండే అవకాశముంది. హైదరాబాద్‌కు తిరిగి వచ్చాక కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, విస్తరణ, శాఖల మార్పుకు ముహూర్తం ఫిక్స్ చేస్తారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ గాంధీ కేరళం పర్యటన సమయంలోనే రేవంత్ సైతం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వీలైతే అక్కడే రాహుల్‌తో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, విస్తరణ అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. లేదంటే ప్రత్యేకంగా ఢిల్లీకి వెళ్లి చర్చలు జరిపే అవకాశముంది.

# పొలంలో బయటపడిన నిధి.. ఏకంగా 70 పురాతన నాణేల లభ్యం

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పొలం చదును చేస్తుండగా అదృష్టం తలుపు తట్టింది. మట్టిలో నుంచి మెరిస్తూ పురాతన నాణేలు ప్రత్యక్షమయ్యాయి. కానీ, ఆ అదృష్టమే చివరకు పోలీసుల వరకు వెళ్లేలా చేసింది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజీ కొత్తూరు గ్రామంలో ఓ రైతు పొలాన్ని ట్రాక్టర్లతో చదును చేస్తుండగా, భూమిలో నుంచి సుమారు 70 పురాతన నాణేలు బయటపడ్డాయి. వీటిని చూసిన అక్కడ ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు వాటిని తీసుకున్నారు.

అయితే, బయటపడ్డ నాణేల పంపకాల విషయంలో ట్రాక్టర్ డ్రైవర్ల మధ్య విభేదాలు తలెత్తాయి. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ వచ్చాయనే గొడవ చిలికి చిలికి గాలివానలా మారి గుప్త నిధి విషయం గ్రామస్థులకు తెలియడంతో చివరకు పోలీసుల వరకు వెళ్లింది. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఓ వ్యక్తి దగ్గర ఉన్న రెండు నాణేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక పరిశీలన అనంతరం, ఈ నాణేలు 14వ శతాబ్దానికి చెందినవిగా గుర్తించారు. ఇవి బహుమనీ సుల్తానుల కాలం నాటివని పురావస్తు శాఖాధికారులు భావిస్తున్నారు. మిగిలిన నాణేల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# ఐదేళ్ల పసిపాప హత్య.. చెరువు కట్టపై మృతదేహం

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నారాయణపేట జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఐదేళ్ల పసిపాపను గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేసి ఇంటికి సమీపంలోని చెరువు కట్టపై పడవేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లాలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంజప్ప, శిరీష దంపతులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. వీరికి తేజశ్రీ (5) అనే కూతురు, ఒక చిన్న కుమారుడు ఉన్నారు. కుమారుడు చిన్నవాడిగా ఉండటంతో తమ వెంట తీసుకెళ్లగా, తేజశ్రీని గ్రామంలోనే నానమ్మ సంజమ్మ, తాత సంజయ్య వద్ద ఉంచారు. తేజశ్రీ స్థానిక అంగన్వాడీలో చదువుతోంది. వేసవి కావడంతో బుధవారం రాత్రి ఇంటి ఆవరణలోనే నిద్రిస్తున్న సమయంలో ఈ దారుణం జరిగింది. అర్ధరాత్రి సమయంలో చెరువు కట్ట వైపు నుంచి వస్తున్న కొందరు యువకులు పాప మృతదేహాన్ని గుర్తించి వెంటనే ఇంటికి చేరుకుని వృద్ధ దంపతులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలికి చేరుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు చూసేసరికి తేజశ్రీ మృతి చెందినట్లు నిర్ధారించారు. పాప ఒంటిపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో ఆభరణాల కోసం ఈ దారుణానికి పాల్పడ్డారా..? లేక మరేదైనా కారణం ఉందా..? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందుకున్న నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి చేరుకుని జాగిలాలు, క్లూస్ టీంల సహాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

# ప్రభుత్వ బడుల్లోని విద్యార్థులకు తీపికబురు..

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల పట్ల ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా రాబోయే 2026-27 విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో కొత్త నిబంధనలు అమలు చేయాలని నిర్ణయించింది.

ఇక ఒకే రంగు యూనిఫామ్..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరిలో సమానత్వ భావం పెంపొందించేందుకు ప్రభుత్వం 'ఒకే రాష్ట్రం - ఒకే యూనిఫామ్' విధానాన్ని తీసుకురానుంది. గతంలో పాఠశాలల రకాలను బట్టి వేర్వేరు రంగులు ఉండగా, ఇకపై అన్ని స్కూళ్లలో ఒకే రంగు, డిజైన్ ఉన్న యూనిఫామ్ అమలు చేయనున్నారు. ఇది విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపును ఇవ్వడమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలలకు ఓ బ్రాండ్ ఇమేజ్‌ను తీసుకువస్తుందని విద్యాశాఖ భావిస్తోంది.

21 వస్తువులతో కూడిన 'స్పెషల్ కిట్'

విద్యార్థుల చదువుకు కావాల్సిన సామాగ్రి కోసం తల్లిదండ్రులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం 21 వస్తువులతో కూడిన భారీ స్కూల్ కిట్‌ను సిద్ధం చేస్తోంది. ఆ కిట్‌లో మూడు జతల యూనిఫామ్ క్లాత్, షూస్, రెండు జతల సాక్స్, స్కూల్ బ్యాగ్, బెల్ట్, టై, నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, ఎరేజర్, షార్ప్‌నర్, జామెట్రీ బాక్స్, డిక్షనరీ వంటి అత్యవసర వస్తువులు ఉండనున్నాయి. పాఠశాలలు పున:ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులందరికీ ఈ కిట్లు అందేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది.

# బనకచర్లకు అంగీకరిస్తే తెలగాణకు అన్యాయమే: కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): లోక్‌సభ సాక్షిగా కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను అమలు చేయడంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు. ప్రధానంగా బనకచర్ల ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు కేటాయించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ నిర్ణయం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతు ఇచ్చే ఉద్దేశంతోనే కేంద్రం ఈ కేటాయింపులకు అంగీకారం తెలిపిందని ఎంపీ వంశీ కృష్ణ విమర్శించారు.

మౌలిక సదుపాయాల కల్పనలోనూ..

మౌలిక సదుపాయాల కల్పనలోనూ తెలంగాణ పట్ల వివక్ష కొనసాగుతోందని వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే దాదాపు 9 విమానాశ్రయాలు ఉన్నాయని గుర్తు చేశారు. కొత్త విమానాశ్రయాల కేటాయింపులో తెలంగాణను విస్మరించడం సరికాదన్నారు. విభజన హామీలను గాలికొదిలేసి, రాజకీయ ప్రయోజనాల కోసం ఒక రాష్ట్రానికి కొమ్ముకాస్తూ తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ ఎంపీ వంశీకృష్ణ నిలదీశారు.

# సంచలన నిర్ణయం దిశగా డొనాల్డ్ ట్రంప్

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నార్త్ అట్లాంటిక్ ట్రిటీ ఆర్గనైజేషన్ సైనిక కూటమి నుంచి అమెరికా బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. తాజాగా డొనాల్డ్ ట్రంప్ అమెరికన్ మమీడియాతో మాట్లాడుతూ.. నాటో నుంచి బయటకు వచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు చెప్పారు. నాటో ఒక "పేపర్ పులి"గా మారిందని అన్నారు. నాటో విశ్వసనీయత గురించి తనకు ముందు నుంచి అనుమానాలు ఉన్నాయని ట్రంప్ అన్నారు. ఇరాన్ యుద్ధ నేపథ్యంలో ట్రంప్‌కు నాటో మిత్రదేశాలు సహకరించడం లేవు. బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీతో పాటు పలు దేశాలు నాటో కూటమిలో ఉంటూ అమెరికా జరుపుతున్న ఇరాన్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పలు సందర్భాల్లో ట్రంప్ యూరప్ దేశాలు, నాటో దేశాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ యుద్ధంలో బ్రిటన్, ఫ్రాన్స్‌లు సహకరించడం లేదని, ఇజ్రాయిల్ వైపు వెళ్తున్న తమ విమానాలకు అనుమతి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇరాన్ దాడుల్లో అమెరికాకు సాయం చేయదని దేశాలను ఉద్దేశిస్తూ.. వెళ్లి మీరు చమురు తెచ్చుకోండి అంటూ హెచ్చరించారు. "ఇరాన్ అగ్ర నాయకత్వాన్ని నిర్మూలించే చర్యలో పాల్గొనడానికి నిరాకరించిన దేశాలు తమకు కావాల్సిన చమురును అమెరికా నుంచి కొనుగోలు చేయాలని లేదా హార్ముజ్ జలసంధి గుండా వెళ్లి చమురు తెచ్చుకోవాలని రెండు ఆప్షన్లు ఇచ్చారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో రాశారు. మిత్రదేశాలపై ట్రంప్ తన అసనాన్ని వ్యక్తం చేస్తూ.. ఇకపై ఆ దేశాలు తమ కోసం తాము ఎలా పోరాడాలో నేర్చుకోవాలని, మిత్రదేశాలకు అమెరికాకు అండగా నిలవట్లేదని, అమెరికా కూడా ఇకపై వారికి సహాయం చేయడానికి అందుబాటులో ఉండదని స్పష్టం చేశారు.


# జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు..

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు సరికొత్త రికార్డు నెలకొల్పాయి. భారీగా పన్ను వసూళ్లు జరగడంతో ఈ మార్చి నెలలో జీఎస్టీ ఆదాయం తొలిసారిగా రూ.2 లక్షల కోట్లు దాటింది. బుధవారం విడుదలైన అధికారిక గణాంకాల ప్రకారం.. మార్చిలో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.2,00,064 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది ఇదే నెలలో వసూలైన రూ.1,83,845 కోట్లతో పోలిస్తే ఇది 8.8 శాతం అధికం కావడం గమనార్హం.

దేశీయంగా స్థిరమైన ఆదాయంతోపాటు దిగుమతులపై పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. దిగుమతులపై పన్నుల రాబడి ఏకంగా 17.8 శాతం పెరగగా, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన ఆదాయం 5.9 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇక రీఫండ్‌లను సర్దుబాటు చేసిన తర్వాత, నికర జీఎస్టీ వసూళ్లు మార్చిలో రూ.1,77,990 కోట్లుగా నమోదయ్యాయి. ఇది గత ఏడాదితో పోలిస్తే ఇది 8.2 శాతం ఎక్కువ. మొత్తం 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ జీఎస్టీ వసూళ్లు సానుకూల వృద్ధిని కనబరిచాయి.

ఈ ఏడాది స్థూల వసూళ్లు 8.3 శాతం వృద్ధితో రూ.22.27 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024-25) ఇవి రూ.20.55 లక్షల కోట్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, దేశ ఆర్థికవ్యవస్థ పటిష్ఠంగా ఉందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థ సుమారు 7 శాతం జీడీపీ వృద్ధితో ముందుకు సాగుతున్న తరుణంలో జీఎస్టీ వసూళ్లు కూడా అదే స్థాయిలో పెరగడం శుభపరిణామమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో అపశ్రుతి చలువ పందిరి కూలి 15 మందికి తీవ్రగాయాలు



న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజన్న ఆలయంలో అపశ్రుతి నెలకొంది. ఆలయం వద్ద వేసిన చలువ పందిరి కూలి 15 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాసిరకంగా ఏర్పాట్లు చేయడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపిస్తున్నారు.

హనుమాన్ చిన్న జయంతి సందర్భంగా బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో హనుమాన్ మాల విరమణ కోసం భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు కూడా వేశారు. ఈ క్రమంలో నాసిరకంగా వేయడంతో చలువ పందిరి కూలిపోయిందని భక్తులు ఆరోపిస్తున్నారు.

# తెలంగాణ పంచాయతీలకు జాతీయ అవార్డుల పంట.. మంత్రి సీతక్క హర్షం

మొదటి పేజీ తరువాయి

గుడ్ ఫర్ గవర్నెన్స్ విభాగంలో వికారాబాద్ జిల్లా కోటేపల్లి మండలం మోతుకుపల్లి గ్రామ పంచాయతీ పురస్కారం దక్కించుకుంది. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపు లభించింది. అలాగే సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ 'విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ' విభాగంలో జాతీయ అవార్డుకు ఎంపికైంది. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన కృషికి గాను ఈ అవార్డు దక్కింది.

సీతక్క అభినందనలు:

దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందంజలో ఉన్న పంచాయతీలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులు ప్రదానం చేస్తోంది. ఈ నేపథ్యంలో రెండు విభాగాల్లో తెలంగాణకు అవార్డులు రావడం పట్ల పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణ రాష్ట్రానికి చెందిన గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం గర్వకారణం. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, మహిళా సాధికారత దిశగా మా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది నిదర్శనం అన్నారు. అవార్డులు అందుకున్న మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బందిని అభినందిస్తున్నాను. ఇలాంటి విజయాలు ఇతర పంచాయతీలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

# తెలంగాణలో భారీగా పెరిగిన 'మీసేవ 'ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి

గతంలో కనిష్టంగా రూ. 35 ఉన్న సర్వీస్ ఛార్జీని ఏకంగా రూ. 62 కు పెంచినట్లు చూపించే ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ పెరిగిన ధరలు బుధవారం నుంచే అమలులోకి వస్తాయని అందులో స్పష్టం చేశారు.

తాజా సవరణ ప్రకారం, తక్షణమే లభించే ఏ-కేటగిరీ (సర్టిఫికెట్ ప్రింట్ వంటివి) సేవలకు రూ. 62 వసూలు చేయనుండగా, ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాల వంటి బి-కేటగిరీ సేవలకు రూ. 80 గా ధరను నిర్ణయించారు. వీటితో పాటు విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఆర్టీఏ సేవలు, ఇతర ప్రభుత్వ దరఖాస్తులపై కూడా అదనపు భారం పడనుంది. సామాన్య ప్రజలు ఎక్కువగా ఉపయోగించే ఈ సేవలపై ఒక్కసారిగా దాదాపు 80 శాతం వరకు ధరలు పెంచినట్లు వస్తున్న వార్తలపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కాగా ఈ మీ సేవ చార్జీలు పెంచినట్లు వస్తున్న వార్తలపై క్లారిటీ రావాల్సి ఉంది.

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధిలో రాజధాని పాత్ర కీలకమని, బెంగళూరు, హైదరాబాద్ తరహాలో అమరావతి సైతం ఏపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలవాలని పెమ్మసాని ఆకాంక్షించారు. అమరావతి కోసం భూములిచ్చిన 29 వేల మంది రైతులకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, వారి కన్నీళ్లే ఈ చట్టానికి పునాది అని భావోద్వేగానికి లోనయ్యారు. 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' వరకు రైతులు పాదయాత్ర చేసినప్పుడు మహిళలపై జరిగిన లాఠీచార్జీలను ఆయన తీవ్రంగా ఖండించారు. కూటమి ఐక్యత కోసం పవన్ కల్యాణ్ కంకణబద్ధుడై ఉన్నారని పెమ్మసాని తెలిపారు. రాజధాని నిర్ణయం మార్పు కేంద్రం పరిధిలోనే ఉంటుందని, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పెమ్మసాని గుర్తు చేశారు.

# తెలంగాణ పోరాటంలో 369మందిని కాంగ్రెస్ కాల్చి చంపింది : కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు

న్యూస్ డెస్క్ ,01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): లోక్ సభలో ప్రవేశపెట్టి అమరావతి చట్టబద్ధత బిల్లుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ విభజన అంశాన్ని ప్రస్తావించారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. 1969లో కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న 369 మందిని తుపాకులతో కాల్చి చంపిందని విమర్శించారు. జై తెలంగాణ అన్నందుకు విద్యార్థులను కాల్చి చంపిన ఘనత కాంగ్రెస్ దే అన్నారు. చివరి దశలో కూడా 1200 మంది ఆత్మ బలిదానంతో తెలంగాణ వచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో నేడు ఏడు ఎయిర్ పోర్టులు ఉన్నాయని, తెలంగాణలో కేవలం ఒకే ఒక్క ఎయిర్ పోర్టు మాత్రమే ఉందన్నారు. ఈ పరిస్థితి కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలే కారణమని కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

రాష్ట్రాల విభజన తర్వాత ఏపీ ప్రజలు తమ రాజధాని ఏదో చెప్పుకోలేని పరిస్థితి రావడం బాధాకరమన్నారు. విభజన తర్వాత రెండురాష్ట్రాలు పోటీతత్వంతో అభివృద్ధి కావలసి ఉన్నా.. సమన్వయ లోపాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ముందుకు సాగాలన్నారు. తెలంగాణ బీజేపీ తరపున అమరావతి చట్టబద్ధత బిల్లుకు మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కాగా.. తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వారిని కాంగ్రెస్ కాల్చి చంపిందనడంతో.. కాంగ్రెస్ ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు.

# ఐటీ రిటర్న్స్ దాఖలు చేస్తే రేషన్ కార్డు కట్!.. ప్రభుత్వంపై కవిత సీరియస్

మొదటి పేజీ తరువాయి




గ్రూప్-1 లో ఏ విధంగా తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారో... ఇప్పుడు అదే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతి నోటిఫికేషన్‌కు ఏదో ఒక జీవో అడ్డం పెట్టి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. డీఎస్సీ కి జీవో నంబర్ 104, గ్రూప్స్ కు జీవో నంబర్ 29, పోలీసు ఉద్యోగాలకు జీవో నంబర్ 46, గురుకులాలకు జీవో నంబర్ 81 లు అడ్డంకిగా ఉన్నాయన్నారు.

ఎత్తున పోరాటం చేస్తాం:

వెంటనే ఈ జీవోలను రివ్యూ చేసి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరుద్యోగులను సమాయాత్తం చేసి ప్రభుత్వం పై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. నిరుద్యోగ యువతను కాంగ్రెస్ తమ రాజకీయ లబ్ధి కోసం వాడుకుందని రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు చెబితే నమ్మరని రాహుల్ గాంధీతో అశోక్ నగర్‌లో హామీ ఇప్పించారు. రాష్ట్రంలో 30 నుంచి 40 లక్షల కుటుంబాల్లో విద్యార్థులు పోటీ పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్నారు. నేను తొక్కుకుంటూ పైకి వచ్చాను అంటూ ముఖ్యమంత్రి చెబుతుంటారు. నిజంగానే నిరుద్యోగుల నెత్తి మీద కాలు పెట్టి తొక్కుకుంటూ మీరు అధికారంలోకి వచ్చారని ఎద్దేవా చేశారు. నోటిఫికేషన్లు వేసే వరకు ప్రభుత్వంతో ఫైట్ చేస్తామని ఇంతమంది నిరుద్యోగుల కన్నీటి గాథలు ఇలా ఉంటే... ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం ఆటలు ఆడుతున్నారంటే నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం చాలా లైటర్ వే లో ఆలోచిస్తోందని అర్థమవుతోందన్నారు.

బాలింతలకు డబ్బులు కిట్‌లు బంద్ చేశారు:

ఈ ప్రభుత్వం వచ్చాక బాలింతలకు డబ్బులు, కిట్‌లు ఇవ్వటం మానేసిందని అంగన్‌వాడీలకు జీతాలు కూడా సరిగా ఇవ్వటం లేదన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ఏడు వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే ఇవ్వటం లేదు. కానీ మూసీకి మాత్రం 7 వేల కోట్లు కేటాయించారని ఆరోపించారు. హామీ ఇచ్చిన విధంగా 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. 9 నెలల క్రితం పెట్టిన నర్సింగ్ ఎగ్జామ్ ఫలితాలు ఇప్పటి వరకు ఇవ్వలేదని ఇన్ని లక్షల మంది ఎఫెక్ట్ అయ్యే జీవోల మీద రివ్యూ చేసే సమయం ఈ ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.

# చేతికి వచ్చే పంట-పశువులకు మేత


**పండిన పంటలు దక్కించుకోలేక పశువులకు మేతగా వేయాల్సిన దుస్థితి.!!**



సిద్దిపేట ( క్రాంతి న్యూస్ )నారాయణరావుపేట , రోజు రోజుకి ఎండలు ముదురుతుండడంతో బోర్లు బావులు, అడుగంటి పోతున్నాయి. చేతికొచ్చే పంటలకు నీరు అందగా ఎండిపోవడంతో పశువులను మేపుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి కొరత వల్ల ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి అందక ఎండిపోతున్నాయి. దీంతో రైతులు చేసేదేమీ లేక ఎండిన పొలాలను పశువులకు గొర్రెలకు మేతగా వదిలిస్తున్నారు. యాసంగిలో భూగర్భ జలాలు పడిపోవడం, బోర్లు వట్టిపోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొట్ట దశలో ఉన్న వరి నీరు అందక నిలువునా ఎండిపోతున్నాయి. పెట్టుబడులు పెట్టి అప్పులు చేసి సాగు చేసిన పంట ఎండిపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు.

# "మందు" విందాగా మారిన మోత్కూరు సింగిల్ విండో

**-చైర్మన్ ఛాంబర్‌లోనే మద్యం విందు!**



మోత్కూర్ ఏప్రిల్ 1(క్రాంతి న్యూస్) రైతులకు సేవ చేయాల్సిన సహకార సంఘం కార్యాలయం కాస్తా అర్థరాత్రి వేళ బార్‌గా మారిపోయింది. సాక్షాత్తూ చైర్మన్ కూర్చునే ఛాంబర్‌నే 'సిట్టింగ్ రూమ్'గా మార్చేసి, టేబుల్‌పై బాటిళ్లు, గ్లాసులు పెట్టి ఉద్యోగులు విందు చేసుకున్న వైనం మోత్కూరులో కలకలం రేపుతోంది.

అసలేం జరిగిందంటే..?

మంగళవారం నిర్వహించాల్సిన సింగిల్ విండో సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది. దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన రైతులు నిరాశతో వెనుదిరిగారు. అయితే, విధులు ముగిసిన తర్వాత కార్యాలయం మూసివేసి వెళ్లాల్సిన కొందరు ఉద్యోగులు, దొరికిందే ఛాన్స్ అన్నట్టుగా కార్యాలయంలోనే తిష్ట వేశారు. చైర్మన్ ఛాంబర్‌ను అడ్డాగా మార్చుకుని మందు పార్టీకి తెరలేపారు.ఈ అర్థరాత్రి విందులో మోత్కూరు సింగిల్ విండో ఉద్యోగులతో పాటు.నల్లగొండ గ్రామీణ సహకార బ్యాంక్ (మోత్కూరు బ్రాంచ్) ఉద్యోగి పృథ్వీ.అడ్డగూడూరు సింగిల్‌విండో కంప్యూటర్ ఆపరేటర్ శివ.మరో ఇద్దరు స్థానిక సిబ్బంది కలిసి ఈ మద్యం సేవనంలో మునిగితేలారు.ఈ విషయం తెలుసుకున్న స్థానిక విలేకరులు అక్కడికి చేరుకుని ఫొటోలు, వీడియోలు తీస్తుండగా, మద్యం మత్తులో ఉన్న ఉద్యోగులు ఏమాత్రం భయం లేకుండా దురుసుగా ప్రవర్తించారు. "ఏం చేసుకుంటారో చేసుకోండి.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ బెదిరింపులకు దిగడం గమనార్హం.ప్రస్తుతం పాలకవర్గాలు అందుబాటులో లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతోనే ఉద్యోగులు ఇలా బరితెగిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. చైర్మన్ కుర్చీకి ఉన్న గౌరవాన్ని గంగలో కలిపేలా వ్యవహరించిన ఈ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజాపాలనతో ఇంటి ముంగిటకే పరిష్కారం శంకరాజుపల్లిలో హ్యాండ్ పంప్స్ మరమ్మతు



ములుగు, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా శంకరాజుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా గ్రామంలోని మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామ సర్పంచ్ దేవులపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం కె.కె గూడెం కాలనీలో పర్యటించి, అక్కడ తాగునీటి సమస్యలను పరిశీలించారు. కాలనీలోని కొడిపె నర్సింగరావు, అనుము వెంకన్న, పోలం రామచంద్రయ్య ఇళ్ల వద్ద కొంతకాలంగా పనిచేయకుండా ఉన్న హ్యాండ్ పంపులను గుర్తించి, వెంటనే మరమ్మతులు చేయించారు. 6వ వార్డు సభ్యురాలు శ్రీలత నీలాద్రి పర్యవేక్షణలో ఈ పనులు పూర్తికావడంతో కాలనీ వాసులకు తాగునీటి ఇబ్బందులు తొలగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ విజయకుమార్ మాట్లాడుతూ, "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలోని ప్రతి సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నాం. ప్రజలకు కనీస అవసరాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. తమ సమస్యపై వెంటనే స్పందించి పంపులను మరమ్మతు చేయించినందుకు సర్పంచ్ విజయకుమార్, వార్డు సభ్యురాలు శ్రీలత నీలాద్రికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రతి నెల 100 కు పైగా ఫోన్స్ రికవరీ చేస్తున్న జిల్లా పోలీస్‌లు

## 11వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ ఐపిఎస్



సూర్యాపేట, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి, వాహనాలు నడిపేటప్పుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడం లక్ష్యంగా, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. అని సూర్యాపేట జిల్లా ఎస్ పి అన్నారు.ఈరోజున జిల్లా పోలీస్, కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ, రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 106 ఫోన్ల ను గుర్తించి, రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చేతుల మీదుగా 11వ సారి, సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రస్తుత రోజుల్లో,మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు, కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహా డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో,అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో, సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న,బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు జిల్లా ఎస్పీ పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో, వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ ల అమలును. నిలిపివేయాలి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ




కుత్బుల్లాపూర్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కార్మిక హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు, ఏఐటీయూసీ కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్. సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కాలరాశి. కార్పొరేట్ సంస్థలకు. పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు కార్మికులను బానిసలుగా చేసే కుట్ర జరుగుతా ఉందని అందుకే 28 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులకు అత్యంత హానికరమైనటువంటి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని వీటిని రద్దు చేయాలని చాలా కాలం నుండి దేశంలో ఉన్నటువంటి కార్మికులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగిందని అయినా కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఏమాత్రం చలనం లేకుండా లేబర్ కోడ్లను అమలు చేయడానికి పూనుకుందని 2026 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తామని చెప్పినా ఐదు రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి ఈరోజు నుంచి అమలుకు వెనక్కి తగ్గడం జరిగిందని ఇప్పటికే దేశంలో కార్మిక వర్గం అత్యంత దుర్భరమైనటువంటి పరిస్థితుల్లో ఉన్నారని కనీస పని గంటలు అమలు చేయక చేసిన పనికి కనీస వేతనం రాక. కార్మిక చట్టాలను అమలు చేయక కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు లేబర్ కోడ్లు.అమలు చేస్తే కార్మికులు యాజమాన్యాలతో సంప్రదింపుల హక్కును కోల్పోతారని ఇప్పటికే విద్య వైద్యం ఉపాధి నుండి ప్రభుత్వాలు పూర్తిగా తప్పుకొని. ప్రజల జీవించే హక్కును కాలరాస్తున్నారని కేరళ రాష్ట్ర వామపక్ష ప్రభుత్వం అసెంబ్లీలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపడం జరిగిందని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బిజెపిని విమర్శిస్తూనే బిజెపి. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి సిద్ధమవుతుందని అన్నారు. కార్మికులకు అత్యంత ప్రమాదకరంగా మారిన లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో కార్మికులు కర్షకులు ఐక్యమై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు స్వామి, సిఐటియు. ఏఐటియుసి నాయకులు కే శీను, మల్లారెడ్డి. శ్రీనివాస్ ఆంజనేయులు. మహేందర్ నర్సింహారెడ్డి, వీరేష్. తదితరులు పాల్గొన్నారు

# పేద ఆర్యవైశ్యుల కర్మ కాండ కొరకు వైకుంఠ భవన్ భూపరిశీలన



సూర్యాపేట, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): జిల్లా కేంద్రంలోని చంద్రన్న కుంట బజార్ లో, నాగులమ్మ గుడి వెనుక భాగం లో పేద ఆర్యవైశ్యులు మరణిస్తే, వారి ఖర్మ కాండల కొరకు, బుదవారం పట్టణ ,ఆర్య వైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి కలకోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య మిత్రులు కొనుగోలు కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్య వైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ, అగ్ర కుల ఆర్యవైశ్యులలో కూడా ఎంతో మంది పేద ఆర్యవైశు ్యలు ఉన్నారని,సొంత ఇండ్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ,జీవనాన్ని కొనసాగుతున్నారని తెలిపారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా మరణిస్తే అద్దె యజమానులు దహన సంస్కారాలకు, అంగీకరించక పోవడంతో, ఎన్నో ఇబ్బందులకు గురై తున్నారని,వారి కొరకు వైకుంఠ కర్మకాండ భవన్ నిర్మించినట్లు ఐతే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,తెలిపారు.ఆధ్యాత్మిక, సమాజ సేవ,దాన ధర్మాల్లో ముందు ఉండే ఆర్యవైశ్యులు పేద ఆర్య వైశ్యుల కొరకు నిర్మించే ఈ భవన్ కు సహరించాలని, తెలిపారు. త్వరలో త్వరలో పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో చర్చించి శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.స్థలం పరిశీలించిన వారిలో జిల్లా ఆర్య వైశ్య మహా సభ మాజీ యువజన సంఘం అధ్యక్షుడు మీలా వంశీ, బిక్కుమల్ల కృష్ణ, బచ్చు పురుషోత్తం, పట్టణ ఆర్యవైశ్య మహాసభ మాజీ కన్వీనర్ కుక్కడపు శ్రీనివాస్,వెంపటి శబరినాథ్, కంద గట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పామిరెడ్డి పల్లి లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభను విజయవంతం చేయండి

## సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం



వనపర్తి, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామం లోని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక పై,తలపెట్టిన గ్రామ సభను విజయవంతం చేయాలని పామిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక పై,గ్రామసభను విజయవంతం చేయాలని అయన తెలిపారు.నేడు గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు,గ్రామ సర్పంచ్ అధ్యక్షతన, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి వేదిక సందర్భంగా గ్రామానికి సంబంధించిన సమస్యలు,చేపట్టబయే కార్యచరణ కార్యక్రమాలు ఈ సభలో గ్రామస్తులందరూ పాలుపంచుకోవడం జరుగుతుంది.గ్రామ ప్రజాప్రతినిధులకు మాజీప్రజాప్రతినిధులకు,మాజీసర్పంచులకు, ఎంపిటిసి లకు, ఉపసర్పంచ్ లకు, వార్డు సభ్యులకు, గ్రామ పెద్దలకు,మరియు మహిళలకు,యువతకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అన్ని కుల సంఘ నాయకులు తప్పకుండా హాజరు కాగలరని,గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు.

KR TV క్రాంతి

# ఆంధ్రప్రదేశ్

epaper.krtvnews.com



## అమరావతి పేరుతో దోపిడీకి చంద్రబాబు ప్లాన్ : వైఎస్ జగన్




ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఏపీ రాజధాని అమరావతి విషయంలో తాము వ్యతిరేకం కాదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. అమరావతి పేరిట దోపిడీ చేయడానికి చంద్రబాబు ఎత్తుగడలు వేశారని ఆరోపించారు. బుధవారం తాడేపల్లి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

రాజధాని అమరావతి నిర్మాణానికి లక్ష ఎకరాలు సేకరిస్తున్నారని, నిర్మాణానికి రూ.2 లక్షల కోట్లు అవసరముంటుందని ఇది ఆచరణలో సాధ్యం కాని పని అని విమర్శించారు. అంత ఖర్చును రాష్ట్రం భరించగలదా ఆలోచించాలని, ఆ భారం ప్రజలపై పడవద్దనే అభ్యంతరం చేశామని పేర్కొన్నారు.

రాజధాని విషయంలో సూచించిన ప్లాన్ బీ మావిగన్ (మచిలీపట్నం, విజయవాడ, గుంటూర్) మధ్యన రాజధాని అనుకూలమని, అందుకు కావాలసిన నేషనల్ హైవే కూడా ఉందని ప్రభుత్వానికి సూచించామని తెలిపారు. అయితే ఈ ప్రతిపాదన చంద్రబాబుకు నచ్చలేదని అన్నారు.

రాజధాని అభివృద్ధి అసాధ్యమని తెలసి కూడా తన స్కాంల కోసం, తన బినామీల భూముల రేట్ల కోసం అమరావతి రాజధాని చేస్తున్నాడని ఆరోపించారు. వైసీపీ హయాంలో మూడు రాజధానుల నిర్ణయంలో స్వార్థం లేదని, సంకుచిత్వం అంతకంటే లేదని వెల్లడించారు.

## ఏపీఎస్‌పీడీసీఎల్‌లో భారీ అవకతవకలు.. 69 మంది అవుట్!




ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఏపీఎస్‌పీడీసీఎల్ పరిధిలోని సబ్-స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ నియామకాలలో భారీ అవకతవకలు వెలుగుచూశాయి. పొరుగు సేవల ద్వారా జరిగిన ఈ నియామకాలలో నకిలీ ధృవపత్రాలతో ఉద్యోగాలు సాధించిన వారిపై సంస్థ కఠిన చర్యలకు దిగింది. ఈ వ్యవహారంపై స్పందించిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి.. పలు జిల్లాల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సమగ్ర విచారణ చేపట్టినట్లు తెలిపారు.

నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని సబ్-స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుల కోసం కొందరు అభ్యర్థులు ఐటీఐ (ఎలక్ట్రిషియన్) అర్హత లేకపోయినా.. నకిలీ సర్టిఫికెట్లు సమర్పించి ఉద్యోగాలు పొందినట్లు వెల్లడైంది. విచారణలో మొత్తం 69 మంది ఈ విధంగా ఫేక్ సర్టిఫికెట్లతో నియామకం పొందినట్లు తేలింది. జిల్లాల వారీగా చూస్తే కడపలో అత్యధికంగా 38 మంది ఉండగా.. కర్నూలు 16, చిత్తూరు 4, నెల్లూరు 4, తిరుపతి 3, అనంతపురం 3, అన్నమయ్యలో 1గా గుర్తించారు.

ఈ నేపథ్యంలో నకిలీ ధృవపత్రాలు సమర్పించిన వారందరినీ తక్షణమే విధుల నుంచి తొలగించాలని సంబంధిత ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని అధికారులను శివశంకర్ ఆదేశించారు. సర్కిళ్ల సూపరింటెండింగ్ ఇంజనీర్లకు కూడా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ ఘటనతో విద్యుత్ శాఖలో నియామకాల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక ఈ వ్యవహారంపై మరింత లోతైన విచారణ జరుగుతుందా?, బాధ్యులపై ఇంకెంత వరకు చర్యలు ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## కృష్ణపట్నం సముద్రంలో చెన్నై బోటు పట్టివేత



ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సర్వేపల్లి నియోజకవర్గం కృష్ణపట్నం సముద్రపు జలాల్లో అక్రమంగా చేపల వేట సాగిస్తున్న తమిళనాడుకి చెందిన బోటును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హై స్పీడ్ బోటు ద్వారా రాత్రి వేళ మత్స్య, మెరైన్ , స్థానిక పోలీసులు సముద్రంలో గస్తీ నిర్వహించారు. బుధవారం చేసిన దాడుల్లో తొమ్మిది బోట్లు పరారు కావడం జరిగింది. ఓ బోటు అందులో ఉన్న సుమారు లక్ష యాభై విలువ కలిగిన మత్స్య సంపదను అధికారులు స్వాధీనం చేసుకొని జువ్వలదిన్నె హార్బర్‌కు తరలించారు. ఈ దాడుల్లో మత్స్యశాఖ ఉన్నతాధికారులు శాంతి, ఏడి చాంద్ బాషా, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## మూడు ముక్కలాట ముగిసింది

### 2028 ఆగస్టుకి అమరావతిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తాం!




ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ధర్మం గెలిచింది, మూడుముక్కలాట ముగిసిందని మంత్రి నారాయణ అన్నారు. అమరావతి రాజధాని అని చట్టసభలో ఆమోదం పొందిందన్నారు. చట్టసభల్లో ఏం మాట్లాడాలో అర్థం కాక వైసీపీ నేతలు ప్లాట్లు, ఖర్చు అంటున్నారని.. ప్లాట్లు ఇక అలాట్ చేయాల్సింది 650 మందికి మాత్రమే అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్ ఏమి మాట్లాడుతున్నాడో అతనికే తెలీదని.. అవినీతి అంటాడు, జీఎస్టీ అంటాడు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. 2028 ఆగస్టుకి రాజధాని అమరావతిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తాం అని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరులో అమరావతి చట్టభద్రతపై మంత్రి నారాయణ హాట్ కామెంట్స్ చేశారు.

'ధర్మం గెలిచింది, మూడుముక్కలాట ముగిసింది. అమరావతి రాజధాని అని చట్టసభలో ఆమోదం పొందింది. చట్టసభల్లో వైసీపీ నేతలు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాక ప్లాట్లు, ఖర్చు అంటున్నారు. ప్లాట్లు ఇక అలాట్ చేయాల్సింది 650 మందికి మాత్రమే. డేటా తీసుకొని మాట్లాడితే బావుంటుంది, ఏది పడితే అది మాట్లాడుతున్నారు. దాదాపు అందరికి రిజిస్ట్రేషన్ అయిపోయింది. 70,790 ప్లాట్లు అలాట్ చేసాం, కొందరికే ఆగాయి. వైఎస్ జగన్ ఏమి మాట్లాడుతున్నాడో అతనికే తెలీదు. అవినీతి అంటాడు, జీఎస్టీ అంటాడు, అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అబద్దాలు మాట్లాడుతున్నారు. నేను ఢిల్లీకి వెళ్లి జీఎస్టీ గురించి మాట్లాడి వచ్చాను. నోటికొచ్చిన రేట్లు చెప్పడం సరికాదు' అని మంత్రి నారాయణ అన్నారు.

'అంతర్జాతీయ స్థాయిలో అమరావతిని నిర్మిస్తున్నాం. ప్రజా పన్ను అమరావతిలో ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టం. హైదరాబాద్ కంటే అమరావతిని అభివృద్ధి చేయాలని సీఎం చూస్తున్నారు. అంతర్జాతీయ క్రీడా స్టేడియంలు కడుతున్నాం. అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ కట్టాలి, అందుకు ల్యాండ్ పూలింగ్ చేస్తున్నాం. 2028 ఆగస్టుకి అమరావతి ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేస్తాం. సర్వే రాళ్లపై వైఎస్ జగన్ బొమ్మ వేసుకోవడాని 750 కోట్లు ప్రజల సొమ్ము ఖర్చు పెట్టాడు. రాజధానులు నుంచి వచ్చే ఆదాయంతో అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి జరుగుతుంది. ప్రజలను తప్పుదోవ పాటించాలనే త్రోవలోనే జగన్ నడుచుకుంటున్నాడు. జగన్ ఏం మాట్లాడారో నాకు అర్థం కాలేదు. జగన్ మూడు రాజధానుల, మూడు ముక్కలాట ముగిసింది. మళ్లీ రాజదాని అంశంపై మరో మూడు ముక్కలాట మొదలు పెట్టారు' అని మంత్రి నారాయణ విమర్శించారు.

## ఏపీ ఎంపీలు మోదీకి భజనపరులు : వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు



ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ విభజన హామీలు, ప్రత్యేక హోదాపై పార్లమెంట్ వేదికగా గళమెత్తిన కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం ఠాగూర్‌కు ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రం నుంచి ఎన్నికైన ఎంపీల తీరుపై ఆమె సోషల్ మీడియా వేదికగా నిప్పులు చెరిగారు.

విభజన హామీలపై చిత్తశుద్ధి ఏది?

రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా ఉన్న మాణిక్కం ఠాగూర్‌కు ఉన్నంత చిత్తశుద్ధి ఆంధ్రప్రదేశ్ ఎంపీలకు లేకపోవడం సిగ్గుచేటని షర్మిల విమర్శించారు. 'ప్రత్యేక హోదా ఏదని అడుగుతుంటే, ఇక్కడ పుట్టిన ఒక్క ఎంపీ అయినా మద్దతుగా నిలబడకపోవడం తెలుగు గడ్డ చేసుకున్న దౌర్భాగ్యం. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని, పౌరుషాన్ని మోదీ గారి కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారు' అంటూ ఆమె మండిపడ్డారు.

బీజేపీ చేతిలో కీలుబొమ్మలు.. రబ్బర్ స్టాంపులు

రాష్ట్ర ప్రయోజనాల కంటే వైసీపీ ఎంపీలకు స్వలాభమే ముఖ్యమని షర్మిల ఆరోపించారు. వారంతా ప్రధాని మోదీకి భజనపరులుగా మారారని, హక్కుల కంటే ఆయన మెప్పే వారికి మిన్న అని ఎద్దేవా చేశారు. వేర్వేరు పార్టీల పేరుతో ఉన్నా, వీరంతా బీజేపీకి బానిసలని, మోదీ చేతిలో రబ్బర్ స్టాంపులని ఆమె అభివర్ణించారు. 11 ఏళ్లు గడుస్తున్నా హోదా గురించి అడిగే దమ్ము, సత్తా ఎవరికీ లేదని నిలదీశారు. రాజధాని నిర్మాణానికి అప్పులెందుకని ప్రశ్నించే ధైర్యం 25 మంది లోక్‌సభ, 11 మంది రాజ్యసభ ఎంపీలకు లేకపోవడం రాష్ట్ర దురదృష్టమని షర్మిల కామెంట్ చేశారు. విభజన హామీలు ఏపీ ప్రజలకు ఇచ్చిన రూ.5 లక్షల కోట్ల విలువైన చెక్కు వంటిదని, దాన్ని ఎంపీలు ఎన్‌క్యాష్ చేసుకోలేకపోతున్నారని విమర్శించారు. పోలవరం ఎత్తును 41 మీటర్లకే పరిమితం చేస్తున్నా, అమరావతికి కేంద్రం సాయం చేయకపోయినా ఎంపీలు మౌనం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేని ఎంపీలు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## నేతన్నలకు గుడ్ న్యూస్ ఉచిత విద్యుత్ అమలు



ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకుంటూ చేనేతలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా చేనేత మగ్గానికి 200 యూనిట్లు, పవర్ లూమ్ కి 500 యూనిట్ల చొప్పున ఉచిత విద్యుత్ అందజేయనున్నామన్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 93,000 చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లకు లబ్ధి చేకూరనుందని చెప్పారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇది నిదర్శనం వివరించారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉత్పత్తి వ్యయం తగ్గి కొంత మేర ఉపశమనం లభించనుందని పేర్కొన్నారు.

2017లో నేతన్నలు తనను కలిసి వారి కష్టాలు చెప్పుకొన్నప్పుడు తన మనసు చలించిందని గుర్తు చేసుకున్నారు. వారికి తన వంతు అండగా నిలిచేందుకు తనకు తానుగా చేనేత బ్రాండ్ అంబాసిడర్ గా ఉండేందుకు ముందుకు వచ్చానని అన్నారు. వారంలో ఒక రోజు ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించాలని తానిచ్చిన పిలుపు యువతలో చైతన్యం నింపిందన్నారు. నివార్ తుపాను కారణంగా వెంకటగిరి చేనేత మగ్గాలకు నష్టం జరిగినప్పుడు స్వయంగా వెళ్లి వారి కష్టాలు చూసి, అండగా ఉంటామని భరోసా ఇచ్చానన్నారు. ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తున్న వేళ కూటమి భాగస్వామ్యపక్షంగా ఉన్నందుకు ఆనందంగా ఉందని చెప్పారు. గడచిన 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ... అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు తీసుకువెళ్తోందన్నారు. ఈ ఉచిత విద్యుత్ పథకం ద్వారా ప్రయోజనం పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి డిప్యూటీ సీఎం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.


## ఆకివీడు దాడి కుట్ర.. ఆ ఐపీఎస్‌పై రఘురామకృష్ణరాజు సంచలన ఆరోపణ



ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): శ్రీరామనవమి పర్యటనలో తనపై జరిగిన దాడి యత్నం వెనుక భారీ కుట్ర ఉందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఘర్షణలకు మాజీ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సూత్రధారి అని ఆయన పేర్కొనడం కలకలం రేపుతోంది. ఈ మేరకు ఆయన కొన్ని కీలక పేర్లను బయటపెట్టారు. ఆకివీడులో హింసను ప్రేరేపించడంలో ఇస్మాయిల్, రాజేష్ ఖన్నా, మీసాలరాజు అనే ముగ్గురు వ్యక్తులు కీలక పాత్ర పోషించారని ఆయన ఆరోపించారు. ఘర్షణలు జరుగుతున్న సమయంలో ఈ ముగ్గురు నిందితులు పీవీ సునీల్ కుమార్‌కు ఫోన్ కాల్స్ చేసినట్లు రఘురామ పేర్కొన్నారు.

హింసకు పురగొల్పిన ఆ ముగ్గురు టెలిఫోన్ డేటా విశ్లేషిస్తే నిందితుల చిట్టా అంతా బయటపడుతుందని రఘురామకృష్ణరాజు అన్నారు. టెక్నికల్ ఆధారాలతో ఎవరూ తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. కాగా, ఆకివీడు పెద్దపేటలోని పురాతన రామాలయాన్ని పునర్నిర్మించాలని రఘురామకృష్ణరాజు సంకల్పించారు. అయితే, ఆ స్థలంలో 'గొంతెమ్మ' దేవాలయం కట్టాలని కోరుతూ దళిత సంఘాలు నిరసనకు దిగాయి. శ్రీరామనవమి రోజున రఘురామ ఆలయ సందర్శనకు వెళ్లినప్పుడు రెండు వర్గాల మధ్య ఘర్షణ తలెత్తి రాళ్ల దాడి జరిగింది. ఈ క్రమంలో తనను అంతం చేసేందుకే కొందరు కత్తులు, రాళ్లతో దాడికి దిగారని రఘురామ ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఘటనను హోంమంత్రి అనిత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా తీవ్రంగా పరిగణించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. రఘురామ చేసిన ఆరోపణల నేపథ్యంలో పోలీసులు ఇప్పుడు ఫోన్ కాల్ డేటాపై దృష్టి సారించినట్లుగా తెలుస్తోంది.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం... పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



ఏపీ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కడప జిల్లా ఒంటిమిట్ట కోదండ రామస్వామి కల్యాణోత్సవం వైభంగా జరుగుతోంది. ఈ ఉత్సవంలో సీఎం చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. స్వామి అమ్మవారికి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించారు. ప్రస్తుతం కల్యాణోత్సవం కార్యక్రమం ప్రారంభమైంది. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనులారా వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. మొత్తం 120 గ్యాలరీలు నిండిపోయాయి. ఈ మేరకు టీటీడీ ఏర్పాట్లు చేసింది.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

గురువారం 02 ఏప్రిల్ 2026

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు భూ నిర్వాసిత రైతులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

## భూములు ఇచ్చిన రైతులకు రుణపడి ఉంటాం- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుకొండ, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కొనయమాకుల క్రాస్ రోడ్ సమీపంలోని పి.ఎస్.ఆర్ గార్డెన్‌లో కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు కోసం భూములు కోల్పోయిన సంగెం, గీసుగొండ మండలాల రైతులకు రాజీవ్ గాంధీ టౌన్ షిప్‌లో ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు కోసం తమ భూములను త్యాగం చేసిన భూ నిర్వాసిత రైతులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర మంత్రులతో చర్చలు జరిపి టెక్స్టైల్ పార్క్ పనులను వేగవంతం చేశామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనులు ఆశించిన స్థాయిలో జరగలేదని, కానీ ఇప్పుడు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొదటగా 50 గజాల స్థలాలు కేటాయించినప్పటికీ, లబ్ధిదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటిని 75 గజాలకు పెంచినట్లు తెలిపారు. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ టౌన్ షిప్ అభివృద్ధికి ఇప్పటికే రూ.80 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం, వెటర్నరీ ఆసుపత్రి, సీసీ రోడ్లు, కల్వర్టులు, విద్యుత్ లైన్లు, ఎంఎస్‌ఎంఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటన అనంతరం 863 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. లేఅవుట్ చేసిన వారికి డ్రా సిస్టమ్ ద్వారా పారదర్శకంగా ప్లాట్లు కేటాయించామని చెప్పారు. ప్రాంత అభివృద్ధికి జిల్లా యంత్రాంగం సమర్థంగా సహకరిస్తోందని, అక్రమ లేఅవుట్లు, భూ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



గీసుకొండ, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వంచనగిరి గ్రామంలో మైనాల శ్రావణ్ కుమార్ నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహాన్ని ప్రారంభించి, లబ్ధిదారులను శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని తెలిపారు. పేదల సొంతింటి కలను నిజం చేయడం ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ వెనక్కి తీసుకోవాలి

## ఐఎఫ్టియు డిమాండ్




ఖమ్మం, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బుధవారం ఖమ్మం నగరంలో జరిగిన లేబర్ కోడ్లు రద్దు కోరుతూ, బ్లాక్ డే కార్యక్రమాన్ని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని విజయవంతం చేశారు అనంతరం ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యాలయంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, జిల్లా కమిటీ సమావేశం తీగల లాజర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోత్ పటేల్ పాల్గొని మాట్లాడారు దేశంలో 50 కోట్ల మంది కార్మికులకు మరణ శాసనాలైన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అనేక సార్వత్రిక సమ్మెలను కార్మిక సంఘాలు నిర్వహించాయని కార్మికుల వ్యతిరేకతను నిరసనను ఎంత మాత్రం పట్టించుకోకుండా, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే ధ్యేయంగా మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి పూనుకోవడం అన్ని భారత కార్మిక వర్గానికి ఇది దుర్దినంగా మిగలనుందని, బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలు 100 ఏళ్ల కార్మిక వర్గ పోరాటల చరిత్ర ఫలితంగా సాధించబడినవని, నేడు మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కేవలం అంబానీ ఆదాని బడా పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం తప్ప దేశ కార్మిక వర్గానికి ఎంత మాత్రం ఉపయోగం లేదని వారి శ్రమని రక్త మాసాలను కార్పొరేట్ సంస్థలకు పెట్టుబడిదారులకు దోచిపెట్టడానికి అనుగుణంగా, రూపొందించబడినవే నాలుగు లేబర్ కొడ్లు అని, వారు అన్నారు తమిళనాడు కేరళ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో లేబర్ కోడ్లు అమలు చేయటానికి వీలులేదని, హెచ్చరిస్తా ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు, దీనిపై ప్రకటించకపోవడం వెనుక బడే భాయ్ మోడీతో ఉన్న బలమైన బంధమా అర్థం కావడం లేదని లేక నాలుగు లేబర్ కోడ్లపై సానుకూలంగా ఉన్నారా, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారితో మాట్లాడి నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకునేలా చేయాలని, అన్నారు లేనియెడల సమ్మెను ఉద్రిక్తం చేసి జాతీయ లెవల్లో అన్ని సంఘాలను కలుపుకొని ఢిల్లీకి మారుస్తామని కార్మిక చట్టాలను కాపాడుకునే వరకు నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు, పోరాడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట రాజు గాజుల మోహన్రావు ఎల్ సైదారావు వీరబాబు ఉపేందర్ దాసు శాంతయ్య నాగరాజు హరీష్ ఎస్కే పాషా గురవయ్య మహేష్ భాస్కర్ సీతయ్య శీలశీ వెంకన్న రాస కచ్చుల మోహన్రావు అశోక్ నవీన్ అనిల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య పల్లి లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభను విజయవంతం చేయండి

## సర్పంచ్ చిట్యాల వెంకటయ్య



వనపర్తి, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలం వీరయ్య పల్లి గ్రామం లోని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక పై,తలపెట్టిన గ్రామ సభను విజయవంతం చేయాలని వీరయ్య పల్లి గ్రామ సర్పంచ్ చిట్యాల వెంకటయ్య తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక పై,గ్రామసభను విజయవంతం చేయాలని అయన తెలిపారు.నేడు గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు,గ్రామ సర్పంచ్ అధ్యక్షతన,99 రోజుల ప్రజా పాలన ప్రగతి వేదిక సందర్భంగా గ్రామానికి సంబంధించిన సమస్యలు,చేపట్టబయే కార్యచరణ కార్యక్రమాలు ఈ సభలో గ్రామస్తులందరూ పాలుపంచుకోవడం జరుగుతుంది.గ్రామ ప్రజాప్రతినిధులకు మాజీప్రజాప్రతినిధులకు,మాజీసర్పంచులకు,ఎంపిటిసి లకు,ఉపసర్పంచ్ లకు,వార్డు సభ్యులకు,గ్రామ పెద్దలకు,మరియు మహిళలకు,యువతకు యఅన్ని రాజకీయ పార్టీల నాయకులకు అన్ని కుల సంఘ నాయకులు తప్పకుండా హాజరు కాగలరని,గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని గ్రామ సర్పంచ్ చిట్యాల వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కారగారం నందు వైద్య శిబిరం




ఖమ్మం, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): బుధవారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో, జిల్లా కారాగారం నందు ఖైదీల ఆరోగ్య పరిరక్షణ కోసం మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో కార్డియాలజీ (హృదయ సంబంధిత వైద్యం), జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ (కంటి వైద్యం) మరియు డెంటల్ (పళ్ల వైద్యం) విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొన్నారు. ఖైదీలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించారు. ప్రత్యేకంగా హృదయ సంబంధిత సమస్యలు, మధుమేహం, రక్తపోటు, కంటి సమస్యలు మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం ఖైదీల శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఏ.శ్రీధర్, పర్య వేక్షణాధికారి, జిల్లా కారాగారం, ఖమ్మం, డా.డి.రామ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఖమ్మం, డా.నరేందర్, సూపరింటెండెంట్, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా.రాంబాబు, ఆర్.ఎం.ఓ, గవెర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఖమ్మం, డా.రాజశేఖర్, డిసిహెచ్ఎస్, డా.చంద్రశేఖర్, డా.నాగేశ్వర రావు( జనరల్ మెడిసిన్), డా. ఎస్.సునీల్ ( జనరల్ మెడిసిన్), డా.లిఖిత (కార్డియాలజిస్టు), డా.ఎస్.కె అస్మా(ఆప్తమాలజీ), డా. నరేష్ (డెంటల్), డా. శ్రీకాంత్ (డెంటల్), మరియు జైలు అధికారులు, డా. సిద్ధార్థ, మెడికల్ ఆఫీసర్, ఏ.సక్రు, జి.లక్ష్మి నారాయణ జైలర్లు, ఏ.సుభాష్, ఎం. వెంకటేశ్వర్లు, హనుమంత రావు, డిప్యూటీ జైలర్స్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ పై సమీక్ష సమావేశం

## నిర్వహించిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.బి.రవి రాథోడ్





మహబూబాబాద్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నివారణ, చికిత్స మరియు అవగాహన కార్యక్రమాల పురోగతిపై బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో హెచ్ఐవి పరీక్షలు, ఎ.ఆర్.టి సెంటర్ల సేవలు, గర్భిణీ స్త్రీలకు హెచ్. ఐ .వి స్క్రీనింగ్, మరియు హెచ్ఐవి వ్యాప్తిని నివారించడానికి తీసుకుంటున్న చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, హెచ్ఐవి నివారణలో అవగాహన ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సురక్షిత జీవన విధానాలను పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించాలని అధికారులకు ఆదేశించారు. లింక్ వర్కర్స్, సర్వోదయ స్వచ్ఛంద సంస్థ, కోఆర్డినేటర్స్, సమన్వయంతో పనిచేసి హెచ్ఐవి కేసుల గుర్తింపు, చికిత్సలో శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, యువతలో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ అర్జున్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కె ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కె.వి.రాజు, నీలిమా శ్వేత,ఆశోక్, సారంగం సిఎస్ఓ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ , కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో మోసం వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

## కేసు నమోదు చేసిన ఎస్ఐ జలంధర్ రెడ్డి

వనపర్తి, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రేమ పేరుతో మోసం చేసిన ఘటన పెద్దమందడి మండలనికి చెందిన తండాకు చెందినటువంటి నున్సావత్ అనిల్ అను అతడు పెద్దమందడి మండలానికే చెందినటువంటి ఒక మైనర్ బాలికను గత కొన్ని రోజుల నుండి ప్రేమ పేరుతో ఆమె వెంటపడి ఆమెకు మాయమాటలు చెప్పి ఆమెను శారీరకంగా వాడుకొని మోసం చేసినటువంటి అనిల్ పై ఫిర్యాదురాలు ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు పెద్దమందడి ఎస్సై జలంధర్ రెడ్డి పై వ్యక్తి పై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్దిగట్ల లో 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభను విజయవంతం చేయండి

## మద్దిగట్ల సర్పంచ్ మేకల రాములు యాదవ్



వనపర్తి, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామం లోని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక పై,తలపెట్టిన గ్రామ సభను విజయవంతం చేయాలని మద్దిగట్ల గ్రామ సర్పంచ్ మేకల రాముల యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక పై,గ్రామసభను విజయవంతం చేయాలని అయన తెలిపారు.నేడు గ్రామపంచాయతీ ఆవరణంలో ఉదయం 10 గంటలకు,గ్రామ సర్పంచ్ అధ్యక్షతన,99 రోజుల ప్రజా పాలన ప్రగతి వేదిక సందర్భంగా గ్రామానికి సంబంధించిన సమస్యలు,చేపట్టబయే కార్యచరణ కార్యక్రమాలు ఈ సభలో గ్రామస్తులందరూ పాలుపంచుకోవడం జరుగుతుంది.గ్రామ ప్రజాప్రతినిధులకు మాజీప్రజాప్రతినిధులకు,మాజీసర్పంచులకు,ఎంపిటిసి లకు,ఉపసర్పంచ్ లకు,వార్డు సభ్యులకు,గ్రామ పెద్దలకు,మరియు మహిళలకు,యువతకు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అన్ని కుల సంఘ నాయకులు తప్పకుండా హాజరు కాగలరని,గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయగలరని గ్రామ సర్పంచ్ మేకల రాముల యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పేరుపల్లిలో ఫూలే-అంబేద్కర్ జయంతి వేడుకలకు పోస్టర్ ఆవిష్కరణ

## వ్యవస్థాపక అధ్యక్షులు దామాల సర్వయ్య



ఖమ్మం, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పేరుపల్లి గ్రామంలో ఫూలే-అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమ్ మిషన్ ఐడియాలజీ ఫౌండర్ ప్రెసిడెంట్ దామాల సర్వయ్య హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 14న ఫూలే-అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఛైర్మన్ దామాల సత్యం మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనలో యువత ముందుండాలని కోరారు. జయంతి రోజున నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దామాల వెంకన్న, అజ్మీరా రాందాస్, పప్పుల శ్రీను, బానోత్ నెహ్రూ, వరద సాయకుమార్, నరేందర్,దాసూరు తుమ్మల రమణ, ధార విజయలక్ష్మి తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుచ్చకాయ విత్తనాలను తిన్నా, మింగినా ప్రమాదకరమా..? వైద్యులు ఏం చెబుతున్నారు..?

హెల్త్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఎండలు మండే మధ్యాహ్నంలో చల్లని పుచ్చకాయ ముక్కను ఆస్వాదిస్తున్నప్పుడు అనుకోకుండా ఒక నల్ల గింజ మింగేయడం చాలా మందికి సాధారణమే. పుచ్చకాయ గింజలను పూర్తిగా వేరుచేయడం కష్టమే కావడంతో ఇది తరచూ జరుగుతుంది. అయితే గింజలు మింగితే ప్రమాదమని ఉన్న అపోహకు ఇప్పుడు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. నిజానికి మన జీర్ణవ్యవస్థ గింజలు మొలకెత్తే స్థలం కాదు. పైగా మనం విసిరేస్తున్న ఈ గింజలు అసలు పోషకాహార నిధులు అని నిపుణులు చెబుతున్నారు. పుచ్చకాయ గింజలు పూర్తిగా సురక్షితమే. వాటిని అలాగే మింగితే అవి ఫైబర్‌లా పని చేసి జీర్ణవ్యవస్థలో పెద్దగా మార్పులేకుండా బయటకు వెళ్లిపోతాయి. కానీ వీటిని సరైన విధంగా తీసుకుంటే అసలు పోషక విలువలు అందుతాయి. భారతీయ వంటకాలలో ఇతర గింజలను మిఠాయిల్లో, కర్రీల్లో వాడే సంప్రదాయం ఉన్నప్పటికీ పుచ్చకాయ గింజలు మాత్రం ఎక్కువగా వృథా అవుతున్నాయి. అయితే పోషకాహార నిపుణులు మొక్కల ఆధారిత ప్రోటీన్, ఖనిజాలను పెంచుకోవడంలో ఇవి ఉపయోగకరమని సూచిస్తున్నారు.



అనేక పోషకాలకు నెలవు..


చిన్నవిగా కనిపించినా పుచ్చకాయ గింజల్లో పోషకాలు అధికంగా ఉంటాయి. ప్రోటీన్ పరంగా ఇవి మంచి మూలం అని చెప్పవచ్చు. సుమారు 30 శాతం వరకు ప్రోటీన్ ఉండి, అర్జినిన్ అనే అమినో ఆమ్లం గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. వీటిలో ఉన్న మంచి కొవ్వులు (మోనో, పాలీ అన్‌సాచురేటెడ్ ఫ్యాట్స్) చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. మెగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా రక్తహీనత సమస్య ఉన్నవారికి ఇవి సహజ పరిష్కారంగా ఉపయోగపడతాయి. పుచ్చకాయ గింజలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వేసవిలో శరీరానికి హైడ్రేషన్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఈ గింజల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని రక్షించి మెరుపును పెంచుతాయి. గుండె ఆరోగ్యానికి ఇవి మద్దతు ఇస్తాయి. వేడి కాలంలో గుండెపై పడే ఒత్తిడిని తగ్గించడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. వీటిలో ఉండే బి విటమిన్లు మెటబాలిజాన్ని మెరుగుపరచి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో సహాయపడతాయి. మధ్యాహ్నం అలసటను తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయి.

ఎలా తినాలి..?

పుచ్చకాయ గింజలు మేలు చేసేవే అయినప్పటికీ వీటిని నేరుగా మింగకూడదు. వీటిని అలాగే మింగడం హానికరం కాకపోయినా పూర్తి ప్రయోజనం అందదు. గింజల పై పొర గట్టిగా ఉండటం వల్ల వాటిని ప్రాసెస్ చేయడం మంచిది. మొలకెత్తించడం (స్ప్రౌటింగ్) ఉత్తమ పద్ధతి. రాత్రంతా నానబెట్టి, రెండు రోజులు మొలకలు వచ్చాక ఎండబెట్టి లేదా వేయించుకుని తినవచ్చు. సులభంగా తినాలంటే గింజలను శుభ్రం చేసి, కొద్దిగా నెయ్యి లేదా నూనెలో వేసి ఉప్పు, కారం, ఆమ్ చూర్ వేసి వేయించుకోవచ్చు. ఇవి సన్‌ఫ్లవర్ గింజల మాదిరిగా రుచిగా ఉంటాయి. పోహా, ఉప్మా, సలాడ్స్ లేదా స్మూతీలలో కూడా వీటిని కలుపుకోవచ్చు. అయితే మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఎక్కువగా తీసుకుంటే ఫైబర్ కారణంగా పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు వేయించిన లేదా మొలకెత్తించిన గింజలనే తీసుకోవాలి. ఇవి అధిక కాలరీలతో కూడినవిగా ఉండటంతో రోజుకు చిన్న మోతాదులో (25–30 గ్రాములు) తీసుకుంటే సరిపోతుంది. ఈ వేసవిలో పుచ్చకాయ గింజలను వృథా చేయకుండా ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి సహజంగా శక్తి, పోషణ లభిస్తుంది. చిన్న గింజలలో దాగి ఉన్న పెద్ద ప్రయోజనాలను గుర్తించి వాటిని ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# రోజూ 6 గంటల నిద్రే.. నిద్రలేమితో ఆర్థిక రంగంపై ప్రభావం, అధ్యయనంలో వెల్లడి

హెల్త్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): భారతదేశం ప్రస్తుతం నిశ్శబ్ద నిద్ర మహమ్మారిగా పేర్కొంటున్న ఒక పెద్ద సమస్యను ఎదుర్కొంటోంది. తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం, దేశంలోని సుమారు 46 శాతం మంది పెద్దలు దీర్ఘకాలిక నిద్రలేమితో బాధపడుతున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పనిచేసే యువతలో ఇది మరింత తీవ్రంగా కనిపిస్తోంది. చాలా మంది రోజుకు కేవలం ఆరు గంటలపాటు మాత్రమే నిద్రపోతున్నట్లు నివేదిక వెల్లడించింది. సర్వే ప్లాట్‌ఫాం నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం అధికంగా స్క్రీన్ వినియోగం, అసమయపాలిత జీవనశైలి, మానసిక ఒత్తిడి కారణంగా యువతలో నిద్ర సమస్యలు పెరుగుతున్నాయి. నిద్ర మధ్యలో అంతరాయం కలిగే వారిలో 72 శాతం మంది రాత్రి సమయంలో మెళకువ వచ్చి వాష్‌రూమ్‌కు వెళ్లాల్సి వస్తోంది. దీనికి తోడు శబ్ద కాలుష్యం, దోమల సమస్య, అనియమిత జీవనశైలి కూడా ప్రధాన కారణాలుగా గుర్తించారు.



తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం..

ఇక నిద్రలేమి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలికంగా సరిపడా నిద్ర లేకపోవడం వల్ల ఆందోళన, డిప్రెషన్, రక్తపోటు, మెటబాలిక్ సమస్యలు, గుండె జబ్బులు, చదువులో ప్రతిభ తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. అంతేకాకుండా చర్మ సంబంధిత వ్యాధులు కూడా పెరుగుతున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితిని నిశ్శబ్ద నిద్ర మహమ్మారిగా పేర్కొంటూ, దీర్ఘకాలిక నిద్రలేమి మెదడు పనితీరును వేగంగా దెబ్బతీస్తుందని, డిమెన్షియా ప్రమాదాన్ని పెంచుతుందని నివేదిక తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన మెటా-విశ్లేషణల ప్రకారం, నిరంతర ఇన్సోమ్నియా అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచే అవకాశం ఉందని పేర్కొంది. లోతైన నిద్రలో మెదడులో పేరుకుపోయే హానికర ప్రోటీన్లు సరిగా తొలగించబడకపోవడమే దీనికి కారణమని నిపుణులు భావిస్తున్నారు.

ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం..

ఆరోగ్యపరమైన ప్రభావాలతో పాటు, నిద్రలేమి ఆర్థిక రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ూచీణ కార్పొరేషన్ అధ్యయనం ప్రకారం, తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఐదు ప్రధాన ఆర్థిక వ్యవస్థలు కలిపి ప్రతి సంవత్సరం సుమారు 680 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూస్తున్నాయి. ఉత్పాదకత తగ్గడం, ఉద్యోగ ప్రదేశాల్లో ప్రమాదాలు పెరగడం, వైద్య ఖర్చులు అధికమవడం, అకాల మరణాలు వంటి కారణాల వల్ల ఈ నష్టం జరుగుతోంది. డిజిటల్ వినియోగం పెరగడం, కోవిడ్ అనంతర ఒత్తిడి నేపథ్యంలో ఈ నష్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, జీవనశైలిలో చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపర్చుకోవచ్చని నివేదిక సూచిస్తోంది. బాగా నిద్రపోతున్న భారతీయుల్లో 60 శాతం మంది తేలికపాటి భోజనం, రోజువారీ వ్యాయామం, ప్రశాంత గృహ వాతావరణం మంచి నిద్రకు దోహదపడుతున్నాయని తెలిపారు. ఈ నివేదికను దేశవ్యాప్తంగా మూడు నెలలపాటు 393 జిల్లాల్లో 89 వేల మందితో నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించారు.

జాగ్రత్తలు తప్పనిసరి..

నియమిత నిద్ర, మేల్కొనే సమయాలను పాటించడం ద్వారా శరీరంలోని సర్కేడియన్ రిథమ్ సక్రమంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రకు ముందు మృదువైన సంగీతం వినడం వల్ల త్వరగా నిద్ర పట్టడమే కాకుండా నిద్ర నాణ్యత కూడా మెరుగవుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, ఆసుపత్రిలో ఉన్న రోగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉదయం సూర్యకాంతి శరీరంలోని మెలటోనిన్ హార్మోన్ నియంత్రణకు సహాయపడుతుంది. సహజ ఆహార పదార్థాలు అధికంగా ఉండే, అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారం తక్కువగా ఉండే ఆహార విధానం పాటించడం కూడా మంచి నిద్రకు దోహదపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.



క్రాంతి KR TV
గురువారం 02 ఏప్రిల్ 2026

# క్రీడలు

epaper.krtvnews.com



## స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు 12 లక్షల ఫైన్



స్పోర్ట్స్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్‌లో మంగళవారం గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు మూడు వికెట్ల తేడాతో విక్టరీ సాధించిన విషయం తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు జరిమానా విధించారు. స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద ఈ సీజన్ తొలి నేరంగా పరిగణిస్తూ .. స్లో ఓవర్ రేటు కింద అయ్యర్‌కు జరిమానా విధిస్తున్నట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది.

ముల్లాన్‌పూర్‌లో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుచేసి విజయంతో టైటిల్ వేటను మొదలెట్టింది పంజాబ్ జట్టు. గిల్ సేన నిర్దేశించిన 163 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన కింగ్స్.. 19.1 ఓవర్లలో 7 వికెట్లు నష్టపోయి గెలుపు బోణీ కొట్టింది. ఈ లీగ్‌లో అరంగేట్ర మ్యాచ్ ఆడిన కూపర్ కనోలి (44 బంతుల్లో 72 నాటౌట్, 5 ఫోర్లు, 5 సిక్స్‌లు) అర్ధశతకానికి తోడు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37, 1 ఫోర్, 4 సిక్స్‌లు) రాణించారు. పంజాబ్ ఆహ్వానం మేరకు మొదట బ్యాటింగ్ చేసిన టైటాన్స్.. బ్యాటర్ల వైఫల్యంతో 20 ఓవర్లకు 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ గిల్ (27 బంతుల్లో 39, 6 ఫోర్లు), జోస్ బట్లర్ (33 బంతుల్లో 38, 3 ఫోర్లు, 2 సిక్స్) మినహా మిగిలినవారంతా తేలిపోయారు.

## ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆ అదృష్టం ఉందా?



స్పోర్ట్స్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ చరిత్రలో ప్రతిభ ఉన్నప్పటికీ, అదృష్టం కలిసిరాని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ప్రతి సీజన్‌లోనూ "ఈసారి కప్ మనదే" అనే ఆశతో బరిలోకి దిగే ఢిల్లీ, ఈసారి (2026) మాత్రం ఒక సరికొత్త ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోంది. ఈ సిజన్‌లో సరికొత్త శకానికి నాంది పలకాలని చూస్తోంది. ఒకప్పుడు జట్టులో నమ్మకమైన ఆటగాడిగా ఉన్న అక్షర్ పటేల్, ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్‌ను ముందుండి నడిపిస్తున్నాడు. అనవసర హడావిడి లేకుండా తన పని తాను చేసుకుపోయే అక్షర్ శైలి, సుదీర్ఘమైన ఈ టోర్నమెంట్‌లో జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్ కానుందని విశ్లేషకులు చెబుతున్నారు. మనోడికి తోడుగా కుల్దీప్ యాదవ్ ఉండటంతో, ఐపీఎల్‌లోనే అత్యంత ప్రమాదకరమైన స్పిన్ జోడి ఢిల్లీ సొంతమైంది.

బలమైన బ్యాటింగ్ ఆర్డర్

కాగితంపై చూస్తే ఢిల్లీ బ్యాటింగ్ లైన్-అప్ అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది. జట్టుకు టాప్ ఆర్డర్‌లో స్టార్ ప్లేయర్ కేఎల్ రాహుల్ వెన్నెముకలా నిలుస్తున్నాడు. గత సీజన్‌లో 539 పరుగులతో అదరగొట్టిన రాహుల్, ప్రస్తుతం రంజీల్లో వరుస సెంచరీలతో భీకర ఫామ్‌లో ఉన్నాడు. మిడిల్ ఆర్డర్ విషయానికి వస్తే.. డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ వంటి హిట్టర్లు ఉండటం జట్టుకు కొండంత అండ. ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల సత్తా వీరి సొంతం. తర్వాత స్థానాల్లో యువ ఆటగాళ్లు నితీష్ రాణా, పతుమ్ నిస్సంకలు జట్టుకు అవసరమైన ముగింపును అందించడంలో ముందుంటున్నారు.

అయితే ఈసారి ఢిల్లీ జట్టు తన బౌలింగ్‌పైనే ఎక్కువ నమ్మకంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జట్టులోకి మిచెల్ స్టార్క్ రావడం బౌలింగ్ దాడి స్వరూపాన్నే మార్చేసింది. ఆరంభంలోనూ, డెత్ ఓవర్లలోనూ అతను బ్యాటర్లకు సింహస్వప్నం. నియంత్రణతో బౌలింగ్ చేయడంలో లుంగి ఎన్గిడి, టీ నటరాజన్ దిట్టగా పేరు సంపాదించుకున్నారు. అఖిబ్ నబీ వంటి బౌలర్లు జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తారని చెబుతున్నారు. అన్నీ బాగున్నా, ఢిల్లీని ఎప్పుడూ వేధించే కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. కీలక సమయంలో ఆటగాళ్లు గాయపడటం ఢిల్లీకి పాత అలవాటే. ప్రస్తుతం స్టార్క్ తొలి మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోవడం వారి గెలుపు అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉందని చెబుతున్నారు. కొన్నిసార్లు మైదానంలో కంటే కాగితంపైనే ఈ జట్టు మెరుగ్గా కనిపిస్తుంది. ఒత్తిడి సమయాల్లో సంయమనం కోల్పోకుండా ఆడటమే ఇప్పుడున్న జట్టు ముందున్న పెద్ద సవాలుగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఓపెనర్ బెన్ డకెట్ చివరి నిమిషంలో తప్పుకోవడంతో ఆ స్థానాన్ని భర్తీ చేయడంపై మేనేజ్మెంట్ దృష్టి సారించాల్సి ఉంది. గత సీజన్ల చేదు జ్ఞాపకాలను మరిచిపోయి, ఆటగాళ్లందరూ నిలకడగా రాణిస్తే ఈసారి ఢిల్లీ ఫ్యాన్స్ ఐపీఎల్ కప్ గెలిచే కల నెరవేరడం అసాధ్యమేమీ కాదు.

డిసి సాధ్యమయ్యే ప్లేయింగ్ XI (అంచనా):

కేఎల్ రాహుల్, పాతుమ్ నిస్సాంక, నితీష్ రాణా, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, అక్షర్ పటేల్ (సి), అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, ఔకిబ్ నబీ, లుంగి ఎన్గిడి, కుల్దీప్ యాదవ్.

## వైభవ్ కు బంపర్ ఆఫర్..ఇంగ్లాండ్ సిరీస్ కు ఎంపిక !



స్పోర్ట్స్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ కారణంగా 15 ఏళ్ల వైభవ్ సూర్య వంశీ పాపులర్ అయ్యాడు. 13 సంవత్సరాలకే ఐపీఎల్ లో అడుగుపెట్టిన ఇతను...ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ తరఫున దుమ్ము లేపుతున్నాడు. కిందటి సీజన్ లో ఓ అద్భుతమైన సెంచరీ చేసిన నేపథ్యంలో వైభవ్ సూర్య వంశీ, పాపులర్ అయిపోయాడు. ఆ తర్వాత అండర్ 19 జట్టులో కూడా అదరగొట్టాడు. మొన్నటికి మొన్న ఎమర్జింగ్ ఆసియా కప్ లో కూడా బరిలోకి దిగి పరుగుల వర్షం కురిపించాడు. అయితే మూడు రోజుల కిందట 15వ పుట్టిన రోజు చేసుకున్న వైభవ్ సూర్య వంశీకి బంపర్ ఆఫర్ తగిలినట్లు చెబుతున్నారు.

వైభవ్ సూర్య వంశీకి బంపర్ ఆఫర్

ఈ సంవత్సరంలో జరగబోయే ఇంగ్లాండ్ సిరీస్ కోసం వైభవ్ సూర్య వంశీని ఎంపిక చేసేందుకు బీసీసీఐ ఆలోచన చేస్తోందని సమాచారం. 15 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో అంతర్జాతీయ క్రికెట్ ఆడే అర్హత సంపాదించాడు వైభవ్. అందుకే అతన్ని జట్టులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. ఐపీఎల్ 2026లో దానికి తగ్గట్టుగానే వైభవ్ ఇరగదీస్తే.. కచ్చితంగా జట్టులోకి వస్తాడని క్రీడా విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే మొదటి మ్యాచ్ లో 15 బంతుల్లో అర్ధ సెంచరీ చేసి, ఆకట్టుకున్నాడు వైభవ్. కాగా, భారత్-ఇంగ్లాండ్ మధ్య జూలైలో 5 టీ20లు జరుగనున్నాయి.

ఇంగ్లాండ్ సిరీస్ కోసం ఎంపిక చేయండి

15 ఏళ్ల వైభవ్ సూర్య వంశీపై మైఖేల్ వాన్ సంచలన వ్యాఖ్యలు వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఇంగ్లాండ్ సిరీస్ కోసం వైభవ్ ను సెలక్ట్ చేయాలని కోరారు వాన్. అతనికి మంచి భవిష్యత్తు ఉందన్నారు.

## 'కింగ్ ఎక్కడున్నా కింగే' రా.. పీబీకేఎస్, కేకేఆర్ చరిత్రలోనే శ్రేయస్ అయ్యర్ టాప్!



స్పోర్ట్స్ న్యూస్, 01 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో కెప్టెన్సీ అనేది ప్రత్యేకం. ఇక్కడ నిరూపించుకుంటే.. భారత జట్టును సారథ్యం వహించే అవకాశాలు మెరుగవుతాయి. కెప్టెన్సీ అంటే కేవలం జట్టును నడిపించడం మాత్రమే కాదు.. ఒత్తిడిలో సరైన నిర్ణయాలు తీసుకుని టీంను విజయపథంలో నడిపించడం కూడా చాలా ముఖ్యం. ఈ విషయంలో భారత స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ తనదైన ముద్ర వేస్తున్నాడు. శ్రేయస్ నాయకత్వం వహించిన జట్లలో విజయం శాతం చూస్తే.. అతడు ఎంత సమర్థవంతమైన కెప్టెన్ అన్నది స్పష్టంగా తెలుస్తోంది.

పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్) కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ అద్భుత రికార్డు నమోదు చేశాడు. అతడి నాయకత్వంలో జట్టు 61.11 శాతం విజయాలు సాధించడం విశేషం. ఇది పంజాబ్ కింగ్స్ చరిత్రలోనే అత్యధికం. ఈ జాబితాలో శ్రేయాస్ తర్వాతి స్థానాల్లో యువరాజ్ సింగ్ (58.6), జార్జ్ బేలీ (51.4), ఆడమ్ గిల్‌క్రిస్ట్ (50.0), మయాంక్ అగర్వాల్ (50.0) ఉన్నారు. ఈ గణాంకాలు చూస్తే పంజాబ్ జట్టును అయ్యర్ ఎంత అద్భుతంగా నడిపిస్తున్నాడో అర్థమవుతుంది. కొన్నేళ్ల పాటు సెమీస్ దాటని పంజాబ్ టీంను శ్రేయస్ ఐపీఎల్ 2025లో ఫైనల్ వరకు చేర్చాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కెప్టెన్‌గా కూడా శ్రేయస్ అయ్యర్ తన ప్రతిభను నిరూపించాడు. కేకేఆర్ తరఫున అతడి విజయం శాతం 58.6గా ఉంది. ఇది కూడా కేకేఆర్ చరిత్రలో టాప్‌లోనే ఉంది. గౌతమ్ గంభీర్ (56.5), దినేష్ కార్తిక్ (51.3), సౌరవ్ గంగూలీ (48.1), ఇయాన్ మోర్గాన్ (45.8) వంటి దిగ్గజ కెప్టెన్లను కూడా అయ్యర్ వెనక్కి నెట్టడం విశేషం. శ్రేయస్ సారథ్యంలో కేకేఆర్ టైటిల్స్ కూడా గెలుచుకుంది.

శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో ముఖ్యంగా కనిపించేది అతడి ప్రశాంత స్వభావం. ఆటపై స్పష్టమైన అవగాహన, మ్యాచ్ పరిస్థితులకు తగ్గట్టు బౌలర్లను ఉపయోగించడం, ఫీల్డింగ్ సెట్టింగ్స్ మార్చడం వంటి అంశాల్లో కూడా ఎంతో తెలివిగా వ్యవహరిస్తాడు. యువ ఆటగాళ్లపై నమ్మకం ఉంచి వారికి అవకాశాలు ఇవ్వడం కూడా శ్రేయస్ నాయకత్వంలో మరో ప్రత్యేకత అనే చెప్పాలి. ఇప్పటికే రెండు జట్లకు కెప్టెన్‌గా నిలిచి టాప్ విజయం శాతంతో చరిత్ర సృష్టించిన శ్రేయస్.. భవిష్యత్తులో ఐపీఎల్‌లో మరిన్ని విజయాలు సాధించడం ఖాయం. అతడి నాయకత్వంలో పంజాబ్ కింగ్స్ ఈ సీజన్‌లో టైటిల్ గెలుస్తుందా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# నాగ్ 100వ చిత్రం కోసం సరికొత్త టెక్నాలజీ

## 25 నుండి 60 ఏళ్ల వరకు



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాలో సీనియర్ నటి టబుతో పాటు యంగ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా కనిపించనున్నట్లు సమాచారం. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్‌గా మారింది. ఈ సినిమా కోసం టాలీవుడ్‌లో ఇప్పటివరకు ఎవరూ ఉపయోగించని ఆధునిక టెక్నాలజీని వినియోగించబోతున్నట్లు తెలుస్తోంది.

ఇందులో నాగార్జున 25 ఏళ్ల యువకుడి నుంచి 60 ఏళ్ల వ్యక్తిగా వివిధ వయసుల్లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఈ విభిన్న వయసుల లుక్స్‌ను సహజంగా చూపించేందుకు మూవీ బృందం డీ-ఏజింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు తెలుగు చిత్ర పరిశ్రమలో ఈ టెక్నాలజీ విస్తృతంగా వినియోగించని నేపథ్యంలో, ఈ సినిమా కొత్త స్టాండర్డ్స్‌ను సెట్ చేసే అవకాశముందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్ని దర్శకుడు ఆర్. కార్తిక్ తెరకెక్కిస్తున్నారు.

# 2040లో ప్రేమ ఎలా ఉండబోతుంది

## ఆసక్తికరంగా 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' టీజర్




తమిళ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ'. ఈ సినిమాలో టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే సెన్సార్ పనులు పూర్తి చేసుకుని 'U/A' సర్టిఫికెట్ అందుకున్న ఈ చిత్రం, అనేక వాయిదాల తర్వాత ఏప్రిల్ 10, 2026న తమిళంతో పాటు తెలుగులోనూ గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా తెలుగులో టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

ఈ టీజర్ విషయానికి వస్తే.. ఇది 2040వ సంవత్సరం నేపథ్యంలో సాగే ఒక ఆసక్తికరమైన ఫ్యూచరిస్టిక్ రొమాంటిక్ డ్రామాగా కనిపిస్తోంది. ప్రస్తుత కాలంలోని ఇన్‌స్టంట్ రిలేషన్ షిప్స్‌ను ఇష్టపడని హీరో(ప్రదీప్ రంగనాథన్) హీరోయిన్ (కృతి శెట్టి), పాతకాలం నాటి స్వచ్ఛమైన ప్రేమను కోరుకుంటారు. అయితే వీరి ప్రేమకథకు ఎస్. జే సూర్య ఎలా అడ్డుపడతాడు. ఎస్. జే సూర్య నడుపుతున్న 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సంస్థ ఉద్దేశ్యం ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇందులో ప్రేమ గురించే కాకుండా 2040లో ఏం మార్పులు రాబోతున్నాయి అనే చిన్న చిన్న విషయాలను కూడా చాలా చక్కగా చూపించారు మేకర్స్. యోగి బాబు, సీమన్, గౌరీ కిషన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నఈ చిత్రాన్ని లేడీ సూపర్ స్టార్ నయనతారతో కలిసి ఎస్.ఎస్. లలిత్ కుమార్ నిర్మించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను 'శ్రీ పద్మిని సినిమాస్' సంస్థ రిలీజ్ చేస్తోంది.




# ట్రైలర్ చూసి

## కొన్ని కొన్ని నమ్మేయాలి డ్యూడ్

'ట్రైలర్ చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి డ్యూడ్' అంటున్నారు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. ఆయన సొంత నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మించిన 'బైకర్' మూవీ ప్రమోషన్స్ కోసం రంగంలోకి దిగిన ఈ పాన్ ఇండియా స్టార్ ఓ స్పెషల్ వీడియో చేశారు. శర్వానంద్ తన ఫ్యామిలీ హీరో అని, ఏప్రిల్ 3న అందరూ బైకర్ సినిమా చూడాలని కోరారు. ఇక బైకర్ ప్రమోషన్స్ కోసం ఏకంగా ప్రభాస్ రంగంలోకి దిగడంతో పాన్ ఇండియా లెవల్‌లో ఈ చిత్రం ఆకట్టుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని తమిళనాడులో థింక్ స్టూడియోస్ విడుదల చేస్తోంది.

'ఇక అతడిని ఆపడం ఎవరి తరమూ కాదు' అనే క్యాప్షన్‌తో ఓ పోస్టర్ రిలీజ్ చేయగా.. అది ప్రజెంట్ వైరల్ అవుతున్నది. కాగా.. ఈ సినిమాలో సీనియర్ నటుడు రాజశేఖర్ 'బుల్లెట్' సునీల్ అనే కీలకమైన పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోలో, భారత రేసర్లు ఓడిపోవడానికి పుట్టలేదని నిరూపించాలనే తపన ఉన్న మాజీ మోటోక్రాస్ రేసర్‌గా రాజశేఖర్ పాత్ర ఆకట్టుకుంది. ఆయన కెరీర్‌లో 18 ఇండియన్ ఛాంపియన్‌షిప్‌లు, 57 సౌత్ జోన్ టైటిల్స్ గెలిచినట్టు చూపించారు. 'బైకర్' చిత్రంలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.



# మైథాలజికల్ టచ్‌తో కొత్త ప్రయోగం!

నటసింహం నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. అయితే మంచి హిట్స్‌తో దూసుకుపోతున్న బాలయ్య, తన సినిమాల ఎంపికలో కూడా వైవిధ్యం చూపిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇటీవల వచ్చిన అఖండ 2 భారీ విజయాన్ని అందుకోవడంతో ఆయన క్రేజ్ మరింత పెరిగింది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ చిత్రం మాస్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇదే జోష్‌లో బాలయ్య మరోసారి గోపీచంద్ మలినేని దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన వీరసింహారెడ్డి మంచి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ హిట్ కాంబో మళ్లీ కలిసి హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఓ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తీసుకురాబోతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

ఇక ఇదే సమయంలో బాలయ్య మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో కూడా వార్తల్లో నిలుస్తున్నారు. యువ దర్శకుడు వివేక్ ఆత్రేయతో ఆయన ఓ సినిమా చేయబోతున్నారు. 'అంటే సుందరానికి', 'సరిపోదు శనివారం' వంటి విభిన్న కథలతో గుర్తింపు తెచ్చుకున్న ఆత్రేయ, ఇప్పుడు బాలయ్యతో సినిమా చేయడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కాంబినేషన్‌లో రాబోయే సినిమాకు 'కురుక్షేత్రం' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ టైటిల్ వినగానే సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ముఖ్యంగా, ఈ చిత్రం మహాభారతం నేపథ్యంతో ఉండొచ్చని టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో కొందరు ఇది పూర్తి స్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ అయి ఉండొచ్చని అంటున్నారు. టైటిల్‌కు తగ్గట్టుగా యుద్ధం, భావోద్వేగాలు, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమా ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు, బాలయ్యతో మైథాలజికల్ టచ్ కలిగిన సినిమా చేయాలని వివేక్ ఆత్రేయ ప్లాన్ చేస్తున్నారని కూడా ఇన్‌సైడ్ టాక్. ఇదే నిజమైతే, బాలయ్య కెరీర్‌లో మరో కొత్త ప్రయోగంగా నిలిచే అవకాశం ఉంది. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, డైలాగ్ డెలివరీకి మైథాలజికల్ కథలు బాగా సూట్ అవుతాయని అభిమానులు భావిస్తున్నారు. మొత్తానికి, బాలయ్య వరుసగా చేస్తున్న ప్రాజెక్టులు చూస్తుంటే ఆయన కెరీర్ మరో స్థాయికి వెళ్లేలా కనిపిస్తోంది. గోపీచంద్ మలినేని ప్రాజెక్ట్, వివేక్ ఆత్రేయ సినిమా ఈ రెండు కూడా భారీ అంచనాలతో రూపొందుతున్నాయి. త్వరలోనే ఈ సినిమాలకు సంబంధించిన అధికారిక ప్రకటనలు రావాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, #####, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com